https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

మంగళవారం | 01-04- 2025 | సంపుటి: 16 , సంచిక: 01, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## ప్రతి అక్షరం ప్రజాహితం - పదహారేళ్ల ప్రయాణం

# ప్రజా కలం 16వ వార్షికోత్సవం

## 16 ఏళ్ల ప్రస్థానం

ఒక్కసిరా చుక్క... లక్ష మెదళ్లకు కదలిక. జర్నలిజంలో సుమారు రెండున్నర దశబ్దాల పాటు అగ్రపత్రికల్లో సేవలందించిన అనుభవం కల్గిన సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో ప్రజా కలం తెలుగు దినపత్రికను 2010లో స్థాపించాం. అక్షరాన్ని ఆయుధంగా మలిచి అక్షరయుద్ధం సాగిస్తూ తమదైన శైలిలో సమాజ హితం కోసం పరితపిస్తూ పత్రికను అంచెలంచెలుగా నూతన ఒరవడితో తీర్చిదిద్దుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్త్రతపర్చాము, నిబద్ధత, నికార్సయిన జర్నలిజంతో పత్రికను నడుపుతున్నాం.

సమాజహితం కోసం.. నేను సైతం అంటూ.. అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అక్షర పోరు సాగిస్తూ విద్యా, వైద్య, రాజకీయ, సాంస్కృతిక తదితర అన్ని రంగాల్లోనూ పలు కోణాలతో వార్తలను వెలికితీస్తూ ప్రజా హితం కోసం సేవలందిస్తున్న ప్రజా కలం తెలుగు దినపత్రికను స్థాపించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకోని **16వ సంవత్సరం** లోని దిగ్విజయంగా అడుగెడుతున్నామని సగర్వంగా చెబుతున్నాము. మీరు ఇప్పటి వరకు అందించిన, అందిస్తున్న సహయ సహకారాలను మునుముందు కూడా ఇలాగే కొనసాగిస్తారని ఆశిస్తూ........

PRAJAKALAM TELUGU DAILY



కలకొండ రామకృష్ణ
ప్రజా కలం
ఎడిటర్ & పబ్లిషర్

# 5 లక్షల కొత్త రేషన్ కార్డులు

మొదటి పేజీ తరువాయి...

**టెండర్ దశలోనే కార్డుల ముద్రణ**

కొత్త రేషన్ కార్డుల ముద్రణ ఇంకా ప్రారంభం కాలేదు. 'పీవీసీ క్యూఆర్ కోడ్ స్మార్ట్ రేషన్ కార్డుల' ముద్రణ బాధ్యతలు అప్పగించటానికి ఈ నెల 11న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ టెండర్లు పిలిచింది. అదే రోజు నుంచి టెండరు బిడ్లు స్వీకరిస్తోంది. 17న ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించింది. టెండర్ల నమోదుకు ఈ నెల 25 వరకు గడువిచ్చి.. టెండర్లు స్వీకరించింది. ఈ ప్రక్రియ ఎప్పుడు ముగుస్తుందో..? లబ్ధిదారుల ఎంపిక ఎప్పుడు పూర్తవుతుందో..? కార్డులు ఎప్పుడు జారీ చేస్తారో..? అని ఆశావహుల్లో ఆందోళన నెలకొంది. అయితే ఈ నెల 30 నుంచి ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ కోటా నుంచి సన్న బియ్యం వస్తాయా..? లేదా..? అని ఆశావహులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే లబ్ధిదారుల జాబితాలో పేరుంటే చాలు.. సన్న బియ్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించటంతో ఆశావహులు ఊపిరి పీల్చుకున్నారు.

**హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ వివాదం.. సీఎం సీరియస్**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ), సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎసఆర్‌హెచ్) యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదంపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అందుకు కారకులైనవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వివాదంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. కాంప్లిమెంటరీ పాసుల విషయంలో తమపై హెచ్‌సీఏ ఒత్తిడి తెస్తోందని, వేధింపులకు గురి చేస్తోందని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఆరోపించిన విషయం తెలిసిందే..! హెచ్‌సీఏ తీరు మారకపోతే.. హైదరాబాద్ నుంచి ఐపీఎల్ వేదికను మార్చుకుంటామని హెచ్చరించింది. దీంతో ఈ వివాదం ముదిరి.. సీఎం దృష్టికి వెళ్లింది. దీంతో.. ఆయన విచారణకు ఆదేశిస్తూ.. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ కొత్తకోట శ్రీనివాసరెడ్డిని విచారణాధికారిగా నియమించారు. సమగ్ర విచారణ జరిపి, నివేదిక ఇవ్వాల్సిందిగా ఆయనను ఆదేశించారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఎవరు ఇబ్బంది పెట్టినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూనిఫాం ఆఫీసర్లయినా, ఇతరులెవరైనా ఉపేక్షించేది లేదన్నారు. కాగా.. ఈ అంశంపై హెచ్‌సీఏ స్పందించింది. తాము కోటాకు మించి కాంప్లిమెంటరీ పాసులను ఎన్నడూ అడగలేదని పేర్కొంటూ.. సోమవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. "హెచ్‌సీఏ క్లబ్ సెక్రటరీలకు ఇచ్చే పాసులు సరిపోక.. మరికొన్ని పాసులను డబ్బులిచ్చి కొనుగోలు చేయడానికి అవకాశమివ్వాలని కోరాం. అందుకు ఎస్ఆర్‌హెచ్ అంగీకరించింది. ఆ తర్వాత ఇలా ఈమెయిల్స్‌ను లీక్ చేయడం పద్ధతికాదు" అని ఆ ప్రకటనలో వివరించింది.

స్టేడియంలో సీట్ల మార్పు సమయంలో.. ఆరెంజ్ రంగు సీట్లకు అయ్యే వ్యయంలో రూ. 10 కోట్ల వరకు సీఎసఆర్ నిధుల కింద అందజేస్తామని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిటీ ముందు పేర్కొన్న ఎస్ఆర్‌హెచ్.. ఆ హామీని నిలబెట్టుకోలేదని ఆరోపించింది. ఆ నిధులను అడిగితే.. స్టేడియానికి రంగులు వేయడానికి ఖర్చుచేశా మని చెప్పిన ఎస్ఆర్‌హెచ్.. పనుల వివరాలు మాత్రం చెప్పడం లేదని వివరించింది. ఇప్పటికైనా ఈమెయిల్ రాయబారాలను కట్టిపెట్టి, సమస్య పరిష్కారానికి హెచ్‌సీఏ కార్యవర్గంతో చర్చించేందుకు ముందుకు రావాలని ఎస్ఆర్‌హెచ్‌ను కోరింది.

# ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

మొదటి పేజీ తరువాయి...

సముద్ర మార్గంలో ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం ఎగుమతిని ప్రారంభించడానికి సోమవారం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో కాకినాడకు చేరుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. కాకినాడ నౌకాశ్రయంలో ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్థానికంగా రాష్ట్ర అవసరాలు తీర్చుకోవడంతోపాటు ఎఫ్‌సీఐ ద్వారా కేంద్రానికి బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. దక్షిణ ఆగ్నేయాసియా, ఆఫ్రికా ఖండ దేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ఆగ్నేయాసియాకు బియ్యం ఎగుమతి చేసే చారిత్రక ప్రక్రియ ప్రారంభమైందని.. తద్వారా ప్రపంచ బియ్యం ఎగుమతి మార్కెట్‌లోకి తెలంగాణ ప్రవేశించిందన్నారు. ఫిలిప్పీన్స్- తెలంగాణ ప్రభుత్వాల మధ్య పలు దఫాల సంప్రదింపుల తర్వాత లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎగుమతికి ఒప్పందం కుదిరింది. అందులో భాగంగా తొలిసారి ఫిలిప్పీన్స్‌కు 12,500 మెట్రిక్ టన్నుల ఎంటీయూ-1010, ఐఆర్-64 రకాల బియ్యం.. కాకినాడ నుంచి ఎగుమతి చేస్తున్నామని, ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. 14 శాతం కంటే తక్కువ తేమ గల నాణ్యతా ప్రమాణాలతో కూడిన బియ్యం పంపుతున్నట్లు చెప్పారు. దీనివిలువ రూ. 45 కోట్లు ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పౌరసరఫరాల సంస్థ ద్వారా ఫిలిప్పీన్స్ పౌరసరఫరాల సంస్థకు బియ్యం ఎగుమతి చేస్తున్నామన్నారు. రాష్ట్ర రైతులకు మేలు చేయడానికే ప్రపంచ దేశాల్లో బియ్యం మార్కెట్ చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో ప్రతిఏటా ప్రతి పంట గతానికంటే ఎక్కువ దిగుబడి సాధించడానికి తమ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. ఈ వానా కాలం సీజన్‌లో రాష్ట్రంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తే, యాసంగిలో 122 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితోపాటు ఈ ఏడాది సుమారు 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు.

**సీఎంఆర్ బిల్లుల మంజూరులో జాప్యం**

రాష్ట్రం నుంచి కేంద్రానికి, ఎఫ్‌సీఐకి సరఫరా చేస్తున్న బియ్యం.. సీఎంఆర్ బిల్లుల మంజూరులో జాప్యం జరుగుతుందని మంత్రి ఉత్తమ్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం వడ్డీభారాన్ని మోయాల్సి వస్తున్నదని చెప్పారు.

# బెట్టింగ్ కేసులు.. సీఐడీ చీఫ్ పర్యవేక్షణలో సిట్

హైదరాబాద్, మార్చి 31 : బెట్టింగ్ యాప్స్‌పై విచారణకు ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసింది. సీఐడీ చీఫ్ పర్యవేక్షణలో సిట్ పనిచేసేలా డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఐజీ (పీ అండ్ ఎల్) ఎం.రమేశ్ నేతృత్వంలోని సిట్‌లో.. ఇంటెలిజెన్స్ ఎస్పీ సింధు శర్మ, సీఐడీ ఎస్పీ వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీ చంద్రకాంత్, సీఐడీ డీఎస్పీ ఎం.శంకర్ సభ్యులుగా ఉంటారు. సిట్ భవిష్యత్ అవసరాల మేరకు ఆర్థిక నేరాల విభాగం(ఈవోడబ్ల్యూ), న్యాయ, ఫోరెన్సిక్ నిపుణులు, ఇతర విభాగాల నుంచి సహాయసహకారాలు పొందేలా ఉత్తర్వుల్లో వెసులుబాటు కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా నమోదైన ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులను సిట్ విచారించనుంది.

దీంతోపాటు.. ప్రస్తుతం అమలవుతున్న చట్టాలను నిక్కచ్చిగా అమలు చేయడం, బెట్టింగ్ యాప్‌లను నిర్మూలించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం జరిపి, పలు సూచనలతో ప్రభుత్వానికి మూడు నెలల్లో సమగ్ర నివేదికను అందజేయనుంది. సిట్ బృందం మంగళవారం డీజీపీ కార్యాలయంలో తొలి సమావేశాన్ని నిర్వహించనుంది. ఇప్పటి వరకు పంజాగుట్ట, మియాపూర్ పోలీసస్టేషన్లతోపాటు.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బెట్టింగ్ యాప్‌లపై నమోదైన కేసులను ఈ సందర్భంగా విశ్లేషించనుంది.

# రాష్ట్రంలో పర్యావరణ విధ్వంసం ఆపండి

మొదటి పేజీ తరువాయి...

ప్రకృతికి నష్టం కలిగించే చర్యలు తీసుకోవడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా బీజేపీ నిజమైన పోరాటం చేస్తుందని చెప్పారు.

**ప్రజలకు కాంగ్రెస్ వెన్నుపోటు**

హైదరాబాద్ : రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేతులెత్తేసిందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, హామీల అమలు కోసం కాంగ్రెసపై ఒత్తిడి తీసుకురావాలని, ఆ పార్టీ నేతలను ఎక్కడికక్కడ నిలదీయాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థలు బలపడాలంటే... బీజేపీని గెలిపించాలన్న నినాదంతో స్థానిక ఎన్నికలకు వెళతామని ప్రకటించారు. బీజేపీ కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో గావ్ ఛలో, బస్తీ చలో అభియాన్ కార్యక్రమాలు, స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమం ద్వారా కేంద్ర పథకాల లబ్ధిదారులతో సమావేశాలు, వన్ నేషన్ - వన్ ఎలక్షన్ జనజాగరణ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా.. రెండు సీట్లను బీజేపీ గెలుచుకుందని గుర్తు చేశారు. బీజేపీ బలపడాలని, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటురని పేర్కొన్నారు. జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని కిషన్‌రెడ్డి వెల్లడించారు. కాగా, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక బరిలో నిలవాలని బీజేపీ నేతలు నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం ఆ పరిధిలోని పార్టీ జిల్లా అధ్యక్షులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు.

# రైజింగ్‌లో రియల్ రంగం



హైదరాబాద్ : హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ దారుణంగా పడిపోయిందన్నది కేవలం ప్రచారం మాత్రమే. ధరలు ఏ మాత్రం తగ్గలేదు. కొనుగోళ్లు కొంత వరకూ తగ్గి ఉండవచ్చేమో కానీ, ఇతర నగరాలకంటే హైదరాబాద్ లో స్థిరపడాలనుకునే వారి సంఖ్య ఈరోజుకు కూడా ఎక్కువగా కనపడుతుంది. ఎందుకంటే అవుటర్ రింగ్ రోడ్డు దగ్గర, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాంతంలోనూ భూముల ధరలు ఏమాత్రం తగ్గడం లేదన్నారు. ఇందుకు ఒకఉదాహరణ చెప్పాలంటే తెల్లాపూర్ లో చదరపు గజం ధర ఎనభై వేల రూపాయలు పలుకుతుంది. నిజానికి రియల్ ఎస్టేట్ రంగం ఏ మాత్రం పడిపోయినా భూముల ధరలు పెరగవు. కనీసం స్థిరంగానైనా కొనసాగేవని రియల్ ఎస్టేట్ వ్యాపారులే చెబుతున్నారు. అయితే అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రభావం కొంత రియల్ ఎస్టేట్ పై పడిందని కొందరు అంగీకరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయిన తర్వాత ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు భారతీయ కుటుంబాలపై ఎక్కువగా ప్రభావం చూపాయి. దీంతో కొంత కొనుగోళ్లు ఈ ఏడాది జనవరి నెల నుంచి కొంత తగ్గింది వాస్తవమే అయినా పూర్తిగా పడిపోయాయన్నది అవాస్తవమని, కేవలం బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు తప్పించి ఇంకా ధరలు భవిష్యత్ లో పెరుగుతున్నాయని తెలిపారు. ఇక ఫ్యూచర్ సిటీ సమీపంలోనూ ఇటీవల భూముల ధరలకు రెక్కలు వచ్చాయని, అక్కడ ఎకరం పొలం ధర యాభై లక్షలరూపాయల నుంచి కోటి రూపాయల వరకూ పలుకుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల కల్లా హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం నిత్యం రైజింగ్ లోనే ఉందని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు చెబుతున్నారు. బెంగళూరు నగరంలో కనీసం యాభై లక్షలకు డబుల్ బెడ్ రూం కొనలేని పరిస్థితి ఉందని, అక్కడి ట్రాఫిక్ తో పాటు తాగునీటి ఇబ్బందులు, భూగర్భజలాలు ఎండిపోవడం, వర్షాకాలంలో మునిగిపోవడం వంటివి హైదరాబాద్ లో లేని కారణంగా ఎక్కువ మంది స్థిరాస్థిపై పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అదే సమయంలో చెన్నై లాంటి నగరంలోని వాతావరణం కూడా సహకరించకపోవడంతో ఇప్పటికీ రియల్ ధరలు ఏమాత్రం తగ్గలేదని బిజినెస్ నిపుణులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు కొత్త వెంచర్లు పుట్టుకొస్తుండటమే ఇందుకు ఉదాహరణ అని అంటున్నారు. ఈ రెండు నగరాలు పరిధికి మించి విస్తరించడం కూడా హైదరాబాద్ లో కొనుగోళ్లు పెరగడానికి కారణంగా చెబుతున్నారు. అయితే హైడ్రా వచ్చిన తొలినాళ్లలో కొంత రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఇప్పుడు అన్నీ సరిచూసుకుని, న్యాయవాదులతో సరి చూపించుకుని కొనుగోలు చేసేవారి సంఖ్య ఎక్కువగా కనపడుతుందని తెలిపారు. మరోవైపు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి భూముల విలువ పెరుగుతుందని మంత్రి చెప్పిన తర్వాత గత రెండు రోజుల నుంచి రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. గతంలో ఎన్ఆర్ఐలు కొంత ఇక్కడ ఆస్తులు కొనుగోలు చేసేందుకు వెనుకంజ వేసినా తర్వాత తిరిగి గత రెండు నెలల నుంచి పుంజుకోవడంతో రియల్ ఎస్టేట్ రంగం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లితుందని, అయితే అన్ని సదుపాయలను, న్యాయపరంగా చిక్కులు ఏమీ లేవని తెలుసుకున్న తర్వాత మాత్రమే కొనుగోలు చేస్తున్నందున కొంత ఆలస్యమవుతుందని రియల్ రంగ నిపుణులు అంటున్నారు.

**9 ప్లాట్ల వేలం రద్దు...** హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు వేలం వేసిన ప్లాట్ల వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ప్లాట్లు వేలంలో సొంతం చేసుకున్న కొందరు డబ్బులు కట్టకపోవడంతో వేలం రద్దు చేయాలని హౌసింగ్ బోర్డు తాజాగా డిసైడ్ అయింది. గతేడాది డిసెంబరులో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలో మిగిలిన ప్లాట్లను వేలం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 72 ప్లాట్లను వేలం వేయాలని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల 44 ప్లాట్లకు మాత్రమే వేలం వేశారు. వాటిలో కేవలం 19 ప్లాట్లు మాత్రమే అమ్ముడుపోయాయి. పశ్చిమ జోన్‌లో మె?త్తం 12 ప్లాట్లు అమ్ముడుపోగా.. వాటిలో 9 ప్లాట్ల వేలం రద్దు చేయాలని అధికారులు తాజాగా నిర్ణయించారు. రూల్స్ ప్రకారం.. వేలంలో ప్లాటు దక్కించుకున్న వారు అయిదు రోజుల్లో 25 శాతం డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన డబ్బు రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించాలి. కానీ ముగ్గురు మాత్రమే పూర్తి డబ్బును చెల్లించారు. మిగిలిన వారు కొంత డబ్బు కట్టి వేలంలో పాల్గొన్నారు. ప్రస్తుతం వేలంపై తెలంగాణ హైకోర్టులో కేసు నడుస్తోంది. కోర్టు తీర్పు వచ్చాక రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులు అనుకుంటున్నారు. వేలం జరిగి రెండు నెలలు అయినా.. 9 మంది 25 శాతం కూడా డబ్బు కట్టలేదు. అందుకే ఆ ప్లాట్ల వేలం రద్దు చేయాలని తాజాగా నిర్ణయించారు. డబ్బులు చెల్లించిన వారికి నోటీసులు పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసులు జారీ చేసే ప్రక్రియ మొదలుపెట్టినట్లు తెలిపారు. ప్లాట్ల వేలంపై వివాదం.. అయితే, హౌసింగ్ బోర్డు ప్లాట్ల వేలంపై వివాదాలు నెలకొన్నాయి. గతేడాది వేలంపాట జరగ్గా.. ఫేజ్-15 నివాసితులు వ్యతిరేకించారు. వారు ప్లాట్ల వేలాన్ని నిలిపివేయాలని తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. వేలం వేసిన భూమిలో కొంత భాగాన్ని రోడ్డు విస్తరణ కోసం కేటాయించారని.. నిబంధనలను ఉల్లంఘించి ప్లాట్లను విక్రయిస్తున్నారని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. మొదట 80 నుండి 100 అడుగులకు రహదారిని విస్తరించాలని అనుకున్నా ప్రతిపాదిత రహదారిలోని 10 అడుగులను అమ్మకానికి పెట్టారని పేర్కొన్నారు. దీనిపై ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తోంది. ఈ కేసు పూర్తయిన తర్వాత ప్లాట్లు దక్కించుకున్నవారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

# సర్కార్ Vs హెచ్‌సీయూ

మొదటి పేజీ తరువాయి...

అయినా.. కొంత మంది రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారులు స్వప్రయోజనాల కోసం విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించింది. ఆ భూమికి యజమాని ప్రభుత్వమేనని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేసింది. దానిపై ఎలాంటి వివాదానికి పాల్పడినా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని హెచ్చరించింది. తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టీజీఐఐసీ), విశ్వవిద్యాలయ అధికారుల సమక్షంలో చేపట్టిన సర్వేలో అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (సెంట్రల్ యూనివర్సిటీ)ది కాదని తేలిందని తేల్చి చెప్పింది. ఆ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఎలాంటి చెరువులూ లేవని, అక్కడ ఉన్న రాళ్ల రూపాలను సంరక్షిస్తామని తెలిపింది. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలోనూ స్థానిక సుస్థిరాభివృద్ధికి, పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఈ భూముల వ్యవహారాన్ని వక్రీకరిస్తున్న విషయం టీజీఐఐసీ దృష్టికి వచ్చిన నేపథ్యంలో వాస్తవాలు ప్రజల ముందు పెడుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వం, టీజీఐఐసీ విడుదల చేసిన ప్రకటనల ప్రకారం.. కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లోని 534 ఎకరాల 28 గుంటల భూమిని హెచ్‌సీయూ శేరిలింగంపల్లి మండల కార్యాలయానికి స్వాధీనం చేసింది. ఈ మేరకు 2004 జనవరి 31న ఉత్తర్వులు (5763/ఎల్‌సీఐ/2003) జారీ చేసింది. అప్పటి శేరిలింగంపల్లి మండల అదనపు గిర్దావర్ ఆధ్వర్యంలో ఈ బదలాయింపు జరిగింది. దీనిపై అప్పటి రిజిస్ట్రార్ వై.నర్సింహులు, శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారి సంతకాలు చేశారు. దీనికి బదులుగా శేరిలింగంపల్లి మండలం గోపన్నపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 36లో 191 ఎకరాల 36 గుంటలు, సర్వే నంబరు 37లోని 205 ఎకరాల 20 గుంటలు... మొత్తం 397 ఎకరాల 16 గంటల ప్రభుత్వ భూమిని అదే రోజు యూనివర్సిటీకి బదిలీ చేయడం జరిగింది. దీనిపై కూడా అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ వై.నర్సింహులు, శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారి సంతకాలు చేశారు. అప్పుడే యూనివర్సిటీకి భూమిని బదలాయించినందున... ఇప్పుడు సర్వే నంబర్ 25లో వర్సిటీకి భూమి ఉందని వాదించడం సరైంది కాదని తెలిపింది.

**సుప్రీం కోర్టులోనూ విజయం**

కంచ గచ్చిబౌలిలోని ఈ భూములను అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓ ప్రైవేటు సంస్థకు కేటాయించిందని, దీనిపై సుప్రీం కోర్టులో పోరాడి తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించిందని వివరించింది. దాని ప్రకారం.. కంచ గచ్చిబౌలి సర్వే నంబరు 25లోని 400 ఎకరాల భూమిని 2004, జనవరి 13న అప్పటిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడా వసతుల అభివృద్ధి నిమిత్తం ఐఎంజీ అకాడమీసకి కేటాయించింది. భూమిని సొంతం చేసుకున్న తరువాత ఆ సంస్థ తన ప్రాజెక్టును ప్రారంభించకపోవడంతో 2006, నవంబరు 21న రాష్ట్ర ప్రభుత్వం ఆ కేటాయింపులను రద్దు చేసి, ఆ భూమిని ఏపీ యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం అండ్ కల్చరల్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించింది. దీంతో ఐఎంజీ సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. సుదీర్ఘ విచారణ అనంతరం.. 2024 మార్చి 7న హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెల్లడించింది. ఆ తీర్పును ఐఎంజీ సంస్థ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. అయితే, 2024 మే 3న ఐఎంజీ పిటిషన్‌ను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. దీంతో ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానికి దక్కింది. అనంతరం.. శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ నేతృత్వంలో ఆ భూమిని ప్రభుత్వ భూమిగా (అస్తబల్ పోరంబోకు సర్కారీ) నిర్ధారించారు. ఆక్రమణలకు గురికాకుండా పరిశ్రమల అభివృద్ధికి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని టీజీఐఐసీకి సూచించారు. దీంతో ఆ భూమిని తమకు కేటాయించాలని టీజీఐఐసీ 2024 జూన్ 19న ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి 2024 జూన్ 24న ఉత్తర్వులు జారీ చేశారు. శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు ఆ 400 ఎకరాల భూమికి సంబంధించి పంచనామా నిర్వహించి, దాన్ని గత ఏడాది జూలై 1న టీజీఐఐసీకి అప్పగించారు. ఆ భూమి ఉమ్మడి హద్దుల గుర్తింపునకు తమ అధికారులకు సహకరించాలని కోరుతూ టీజీఐఐసీ సైబరాబాద్ జోనల్ మేనేజర్.. నిరుడు జూలై 4న హెచ్‌సీయూ రిజిస్ట్రార్‌కు లేఖ రాశారు. జూలై 7న రిజిస్ట్రార్‌ను వ్యక్తిగతంగా కలిసి ప్రతిపాదనలు అందించారు. రిజిస్ట్రార్ సమ్మతితో అదే నెల 19న సర్వే నిర్వహించారు. అదే రోజు హద్దులు నిర్ధారించారు. వాస్తవాలు ఇలా ఉంటే.. కొన్ని మీడియా సంస్థలు ఆ భూమిపై ప్రజలను, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ప్రభుత్వం ఆరోపించింది.

**సర్వే నిర్వహించలేదు: రిజిస్ట్రార్**

కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హెచ్‌సీయూ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్ ఖండించారు. ప్రభుత్వ వాదన నేపథ్యంలో సోమవారమే ఆయన ప్రకటన విడుదల చేశారు. "2024 జూలైలో అక్కడ ఎలాంటి సర్వే నిర్వహించలేదు. ఇప్పటి వరకు భూమి ఎలా ఉందనే దానిపై ప్రాథమిక పరిశీలన మాత్రమే చేశారు. హద్దులకు అంగీకరించినట్లు టీజీఐఐసీ చేసిన ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటి వరకు భూమికి హద్దులు గుర్తించలేదు. దీనిపై హెచ్‌సీయూకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఆ భూమిని వర్సిటీకే ఇవ్వాలని చాలాకాలంగా కోరుతున్నాం. భూమిని కేటాయించడంతోపాటు పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడాలని మరోసారి ప్రభుత్వాన్ని కోరతాం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. టీజీఐఐసీ అధికారులు చెప్పేదాంట్లో వాస్తవం లేదని, ఒక్కసారి విశ్వ విద్యాలయానికి కేటాయించిన భూమిని తిరిగి వెనక్కి తీసుకోవాలంటే విశ్వవిద్యాలయ కమిటీ ఆమోదం పొందాల్సి ఉంటుందని, ఇప్పటి వరకు అలాంటిది ఏమీ జరగలేదని స్పష్టం చేశారు.

**50 ఎకరాల్లో పొదల తొలగింపు**

కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లు, పొదలను టీజీఐఐసీ అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య దాదాపు 50 ఎక్స్‌కవేటర్లతో తొలగించారు. రాళ్లు రప్పలను చదును చేశారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకూ నిరంతరాయంగా పనులు కొనసాగించారు. ఆదివారం ఉదయం ఈ పనులను విద్యార్థులు అడ్డుకున్నారు. దాంతో పోలీసులు, విద్యార్థుల మధ్య జరిగిన తోపులాటతో క్యాంపస‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. భూమి వద్దకు విద్యార్థులు ఎవరూ వెళ్లకుండా రోడ్డు మధ్యలో బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసుల బలగాలు అడ్డుకుంటున్నాయి.

# ప్రజాస్వామ్య ప్రభుత్వం ఇది..

**ప్రజలకు కొండంత అండగా నిలబడతాం - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రూ. 3 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత**

**చెక్కుల పంపిణీతో కిక్కిరిసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం**

**ఆరు మండలాల లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పెద్ద ఎత్తున చెక్కుల పంపిణీ**

షాద్ నగర్ : రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం నడుస్తోందని.. ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొండంత అండగా నిలబడుతుందని ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు కావలసిన అవసరాలను సమకూర్చుతూ ముందుకు సాగుతున్నామని ఇందులో ఇలాంటి సందేహం లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రజలకు స్వయంగా అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా మండలాలైన ఫరూక్ నగర్, కొత్తూరు కొందుర్గు చౌదరిగుడా కేశంపేట నందిగామ మండలాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 24లక్షల 5 వేల రూపాయలను చెక్కులను స్వయంగా అందజేశారు. అదేవిధంగా కొత్తూరు మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులు, కొందుర్గు మండలానికి చెందిన 53, చౌదరిగుడా మండలానికి చెందిన 42 మంది లబ్ధిదారులు, కేశంపేట మండలానికి చెందిన 79 మంది, నందిగామ మండలానికి చెందిన 16 మందికి మొత్తం 218 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల కింద ప్రభుత్వం రూ. 2 కోట్ల 18 లక్షల 10 వేల 116 రూపాయల చెక్కులను అందజేసినట్టు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు ప్రజలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఈ ఒక్కరోజు అందజేసినట్టు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు పనిచేస్తారని ఇందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు.



**కిక్కిరిసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మండల పరిషత్ సమావేశ మందిరం**

వందలాది మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేయడంతో ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంతో పాటు మండల పరిషత్ సమావేశ మందిరం జనాలతో కిక్కిరిసిపోయింది. లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున తరలిరావడంతో కార్యక్రమం విజయవంతమైంది. పండుగలకు ప్రభుత్వం ద్వారా చెక్కులు అందజేయడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పండగకు ముందు తమకు చెక్కులు అందజేసినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా తమను ఆదుకోవడం పట్ల పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ఆయా మండల పార్టీల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జంగా నరసింహా యాదవ్, చలివేంద్రం పల్లి రాజు, హరినాథ్ రెడ్డి, కే చెన్నయ్య, సుదర్శన్ గౌడ్, గంగ్రాతి బాలరాజు గౌడ్, కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, చంద్రకాంత్, వై. యాదగిరి యాదవ్, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, సీతారాం, లింగారెడ్డిగూడెం అశోక్, జాంగారి రవి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు..

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

మంగళవారం | 01-04- 2025 సంపుటి: 16 , సంచిక: 01, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

ప్రజా కలం Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

# 5 లక్షల కొత్త రేషన్ కార్డులు

- ఇప్పటి వరకు 1.26 లక్షల లబ్ధిదారుల ఎంపిక..
- మరో 4.32 లక్షల అర్జీలపై అధికారుల కసరత్తు
- ఈ నెలలోనే కార్డుల పంపిణీ పూర్తయ్యే అవకాశం
- జాబితాలో పేరుంటే ఈ నెల నుంచే సన్న బియ్యం



**హైదరాబాద్, మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి):** రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపిక క్రమంగా కొలిక్కి వస్తోంది. కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన 16 నెలల నుంచి పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తుండగా.. ఈ ఏప్రిల్‌తో లబ్ధిదారుల ఎంపిక, కార్డులజారీ ప్రక్రియ పూర్తయ్యే సూచనలు కనిపిస్తున్నా యి. ఒకవైపు ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తూనే.. మరోవైపు లబ్ధిదారుల లెక్క తేల్చే పనిలో పౌరసరఫరాల శాఖ నిమగ్నమైంది. అయితే కొత్త కార్డుల జారీ ప్రక్రియ కాస్త ఆలస్యమైనా.. లబ్ధిదారుల జాబితాలో పేర్లుంటే చాలు.. సన్న బియ్యం పంపిణీ చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రకటించటం ఆశావహులకు ఊరటనిచ్చింది. రేషన్‌కార్డుల కోసం ప్రజాపాలన, ప్రజావాణి, మీ- సేవ కేంద్రాల్లో సుమారు 18 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులగణన సర్వేలో కూడా రేషన్‌కార్డులు లేనివారు వివరాలను వెల్లడించారు. కానీ, ఇప్పటి వరకు 1.26 లక్షల మంది లబ్ధిదారులను మాత్రమే అధికారులు ఎంపిక చేశారు. ఇంకా లక్షల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డునే ప్రాతిపదికగా తీసుకుంటున్న విషయం విదితమే. వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి 'ఎల్‌వోసీ' (లెటర్ ఆఫ్ క్రెడిట్)కి దరఖాస్తు చేసుకోవాలన్నా, ఆస్పత్రి బిల్లులు సమర్పించి సీఎం రిలీఫ్ ఫండ్ పొందాలన్నా రేషన్‌కార్డు ఉండాల్సిందే. పెళ్లిళ్లు చేసుకొని వేరుగా కాపురాలు పెట్టిన పిల్లలు.. కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, తీసివేతల కోసం పలు కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. దరఖాస్తులు లక్షల సంఖ్యలో రావటంతో వాటిని వడపోసి, అర్హత కలిగిన కుటుంబాలను ఎంపిక చేయటానికి జాప్యమవుతోంది. ఇప్పటి వరకు 1.26 లక్షల కుటుంబాలను ఎంపిక చేశారు. అయితే వీరికి కొత్త కార్డులు జారీ చేయలేదు. లబ్ధిదారుల జాబితాలో మాత్రం పేర్లున్నాయి. ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఈ 1.26 లక్షల కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. ఇవికాకుండా మరో 4.32 లక్షల కుటుంబాలపై కసరత్తు చేస్తున్నారు. ఇవికాకుండా 1.50 లక్షల మంది ఒంటరి సభ్యుల దరఖాస్తులు వచ్చాయి. వీరిలో కొందరు పాత కార్డుల్లోకి వెళ్తారా..? కొత్తగా ఎంపిక చేసిన 1.26 లక్షల జాబితాలోకి వెళ్తారా..? 4.32 లక్షల కార్డుల్లోకి చేరుతారా..? అన్నది పూర్తిస్థాయి కసరత్తు తర్వాతే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. త్వరలోనే లెక్క తేలుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ కసరత్తు పూర్తయితే 5 లక్షల నుంచి ఐదున్నర లక్షల కుటుంబాల ఎంపిక పూర్తవుతుంది. కానీ దరఖాస్తుల సంఖ్యకు.. ఎంపిక చేసే లబ్ధిదారుల సంఖ్యకు పోల్చి చూస్తే చాలా తేడా ఉంది. సుమారు 10 లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉంటుందని అధికారులు కొంతకాలంగా చెబుతూ వస్తున్నారు. కానీ ఇందులో 50 నుంచి 55 శాతం వరకే కార్డులు పంపిణీ చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరోవైపు మీ-సేవ కేంద్రాలతోపాటు, ప్రతి సోమవారం కలెక్టర్లు నిర్వహించే ప్రజావాణిలో ఇప్పటికీ దరఖాస్తులు వస్తున్నాయి. అయితే సమగ్ర కుల గణన సర్వేను ప్రాతిపదికగా తీసుకొని ప్రభుత్వం రేషన్‌కార్డు లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.


తరువాయి 2వ పేజీలో...

## రాష్ట్రంలో పర్యావరణ విధ్వంసం ఆపండి

### సర్కారు చర్యలను ఖండిస్తున్నాం

- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి):** హెచ్‌సీయూలో పర్యావరణ విధ్వంసాన్ని నిలిపివేయాలని కేంద్ర, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని వేలం వేసేందుకు కాంగ్రెస్ సర్కారు తీసుకున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాల గొంతునొక్కడం, విద్యార్థుల ఆందోళనను క్రూరంగా అణిచివేయడం, పచ్చదనాన్ని, జీవవైవిధ్యాన్ని విధ్వంసం చేయడం, నిధుల కోసం హైదరాబాద్ పర్యావరణాన్ని పణంగా పెట్టడం.. ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిర్ణయం ఇక్కడి జీవవైవిధ్యానికి గొడ్డలిపెట్టుగా మారిందని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌కు ఆక్సీజన్ అందిస్తున్న ఈ ప్రాంతపు అటవీసంపదను, జీవవైవిధ్యాన్ని కాపాడాలని 'ఎక్స్' వేదికగా కోరారు. కాగా, హెచ్‌సీయూ.. తెలంగాణకే తలమానికమని, కొన్ని వేలమంది నిష్ణాతులను తీర్చిదిద్దిందని ఎంపీ ఈటల రాజేందర్ గుర్తు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ భూములు అమ్మడం ద్వారా వచ్చే ఆదాయంతో అప్పులు కట్టేందుకు ప్రభుత్వం




ప్రయత్నిస్తోందని విమర్శించారు. "హైదరాబాద్ లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారింది. రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి ఆలోచన చేస్తున్నారో తెలియడం లేదు. విద్యార్థులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. యూనివర్శిటీ భూముల్లో ఎన్నో వనరులు ఉన్నాయని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ భూమి అయినప్పటికీ...

తరువాయి 2వ పేజీలో...

## ఆఫ్ లైన్‌లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క - జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించిన డిప్యూటీ సీఎం
- రాజీవ్ యువ వికాసం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం

పెద్దపల్లి, మార్చి31: (ప్రజాకలం ప్రతినిధి) ఆఫ్ లైన్ లో కూడా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,రాజీవ్ యువ వికాసం పథకం క్రింద సర్వర్ పని చేయని పక్షంలో ఆఫ్ లైన్ దరఖాస్తులు స్వీకరించి ఎంపిడిఓ,తహసిల్దార్ కార్యాలయంలో ఆన్ లైన్ దరఖాస్తు నమోదు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ పథకం మానిటరింగ్ కోసం ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారి ప్రత్యేకంగా నియమించాలని డిప్యూటీ సీఎం సీఎస్ కు సూచించారు.ఎస్సి,ఎస్టీ,బీసి,మైనార్టీ దరఖాస్తులు పరిశీలించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,2018 లో ఎస్సి,ఎస్టి కార్పోరేషన్ క్రింద దరఖాస్తు చేసుకున్న కొందరికి యూనిట్ మంజూరైనప్పటికి సబ్సిడి విడుదల



కాలేదని తెలిపారు.గతంలో దరఖాస్తు చేసుకొని సబ్సిడీ మంజూరు కాని దరఖాస్తులను తిరస్కరించి వారు నేడు మరో సారి దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించామని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో పాత దరఖాస్తుల స్వీకరణకు చేపట్టిన చర్యలను డిప్యూటీ సీఎం కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్,జిల్లా బీసి అభివృద్ధి రంగా రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ రవి కుమార్ బవినోద్ కుమార్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీయూ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు


- ఇద్దరు విద్యార్థుల ఆచూకీని సర్కార్ బయటపెట్టాలి
- ఈ అంశంపై రాహుల్ స్పందించాలి: కేటీఆర్



**హైదరాబాద్, మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి):** "నువ్వు ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటే భవిష్యత్ తరాలకు స్మశానాలకు కూడా జాగలు ఉండవన్నావు కదా.. మరిప్పుడు ప్రభుత్వ భూములు అమ్ముతూ.. నువ్వు చేస్తున్నదేంటి రేవంత్‌రెడ్డీ" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న భూ పరిరక్షణ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిలుస్తుందని పేర్కొన్నారు. పలువురు హెచ్‌సీయూ సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి అక్కడి పరిస్థితులను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భూముల పరిరక్షణకు యూనివర్సిటీ విద్యార్థులు చూపుతున్న తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. హెచ్‌సీయూలో ఇద్దరు విద్యార్థులను అరెస్టుచేసి జైలుకు పంపినట్లు చెబుతున్నారని, వారి ఆచూకీని ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో హెచ్‌సీయూకు రెండు సార్లు వచ్చి వెళ్లిన రాహుల్‌గాంధీ.. ఇప్పుడు తాజా అంశంపైనా స్పందించాలని కోరారు. బీజేపీతోపాటు ఇతర రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు... ఈ విషయమై ఎందుకు మాట్లాడడం లేదు? విద్యార్థుల తరఫున నిలబడేందుకు వారి మనసు రావడం లేదా? అని నిలదీశారు. ఫ్యూచర్ సిటీ, ఫార్మా సిటీల్లో 45,000ఎకరాలు అందుబాటులో ఉన్నప్పటికీ.. 400 ఎకరాలపై ఎందుకింత దారుణంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వందలాది బుల్డోజర్లతో అక్కడున్న చెట్లు, జంతువులను చంపి.. మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. హెచ్‌సీయూ చుట్టూ ఉన్న పచ్చదనాన్ని కాపాడుకోగలిగితే భవిష్యత్తుకు భరోసా ఉంటుందని.. లేదంటే ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

# సర్కార్ Vs హెచ్‌సీయూ

### కంచ గచ్చిబౌలి భూములు మావే: సర్కార్ - కాదు మావే: హెచ్‌సీయూ



**హైదరాబాద్, మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి):** ప్రభుత్వం వేలం వేయాలనుకుంటున్న కంచ గచ్చిబౌలి భూములపై రగడ కొనసాగుతోంది! రాత్రి పగలు తేడా లేకుండా దాదాపు 50 ఎక్స్‌కవేటర్లతో ఆ భూములను చదును చేసే కార్యక్రమాన్ని సర్కారు ముమ్మరంగా చేస్తుంటే.. ఆ భూములు వర్సిటీవేనని, వాటిని తమకు అప్పగించాలంటూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు ఆందోళన తీవ్రం చేస్తున్నారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకూ చదును చేసే కార్యక్రమాలను అడ్డుకున్న విద్యార్థులు.. సోమవారం వివిధ రాజకీయ పార్టీలను ఆశ్రయించారు. వారికి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మద్దతు పలికాయి. వేలాన్ని ప్రభుత్వం వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే, ఆ భూములు ప్రభుత్వానివేనంటూ టీజీఐఐసీ ఆధారాలను బయటపెట్టింది. సోమవారం ఉదయం, సాయంత్రం రెండు ప్రకటనలను విడుదల చేసింది. ప్రస్తుతం వివాదం నెలకొన్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్‌సీయూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి సర్కారు 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ సంతకం చేశారని తెలిపింది. సంబంధిత కాపీలను ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) విడుదల చేసింది. అయితే, కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హెచ్‌సీయూ రిజిస్ట్రార్ ఖండించారు. దీంతో, ఇప్పుడు ఈ అంశం చర్చనీయంగా మారింది.

**హెచ్‌సీయూ భూమి అంగుళం కూడా లేదు**

కంచ గచ్చిబౌలిలో వేలానికి ప్రతిపాదించిన 400 ఎకరాల్లో ఒక్క అంగుళం కూడా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ (హెచ్‌సీయూ) భూమి లేదని.. ఆ భూమిపై పూర్తి యాజమాన్య హక్కు తనదేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

తరువాయి 2వ పేజీలో...



## ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

- కాకినాడ ఓడరేవు నుంచి ఎగుమతి ప్రారంభం..
- జెండా ఊపి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్
- విదేశాలకు బియ్యం ఎగుమతి ఆరంభం మాత్రమేనని వ్యాఖ్య
- తొలి విడతగా 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం రవాణా


హైదరాబాద్ : భారత దేశంలో తెలంగాణలోనే అత్యధికంగా వరి పండుతుందని తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దీనికి గత వానాకాలంలో పండిన 153 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యమే నిదర్శనమని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

## భూములమ్మితే తప్ప పాలించే పరిస్థితి లేదా?

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి):** సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించాలంటూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా తప్పుపట్టారు. "సీఎం రేవంత్.. మీకు కనీస మానవత్వం లేదా? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే... వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా? అమ్మాయిలని చూడకుండా జుట్టు పట్టుకుని లాక్కెళ్తారా? ఇదేం పద్ధతి? భూములు అమ్మితే తప్ప రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా? రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా? ఇదేం పాలన? అంతమాత్రానికి మీరెందుకు... కేఏ పాల్‌కు అప్పగించినా అదే పని చేస్తారు" అని తీవ్రంగా విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. లాఠీచార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, మొత్తం ఘటనపై విచారణ జరపాలని సంజయ్ డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జి



జరుగుతుంటే విద్యా కమిషన్ ఏం చేస్తోందని నిలదీశారు. విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని చెప్పారు. కాగా, తెలంగాణలో హరిత విధ్వంసం జరుగుతోందని సంజయ్ ఆరోపించారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 25లక్షల చెట్లను నరికేసి, హరితహారం పేరుతో కొనోకార్పస్ కల్లోలం తెచ్చింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కంచ గచ్చిబౌలిలో చెట్లు నరికి ప్రకృతిని నాశనం చేస్తోంది. గొడ్డలి మారలేదు.. పట్టిన చేతులే మారాయి. తెలంగాణాలో పాలన.. అటవీ నాశన మాఫియా చేతిలో బందీ అయింది" అని ఎక్స్ వేదికగా విమర్శించారు. కాగా, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రధాని మోదీ ఫొటో పెట్టకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

## రుద్రంగిలో ఘనంగా ఉగాది వేడుకలు




రుద్రంగి, మార్చి 31, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో తెలుగు సంవత్సరాది అయిన విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ప్రజలు శ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. స్థానిక హనుమాన్ ఆలయంలో వేదపండితుడు హరి శర్మ పంచాంగం పఠనం వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి హాజరైయ్యారు. పలువురు ప్రజాప్రతినిధులు వారి భవిష్యత్తును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడి, భవిష్యత్తు తరాలకు వారసత్వంగా అందించాలన్నారు. అలాగే మండల ప్రజలంతా సుఖసంతాలతో జీవించాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భముగా మండల ప్రజలకు ఆయన ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చెర్మెన్ కొమిరె శంకర్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్య నాయకులు బైర గంగమల్లయ్య, గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగనర్సయ్య, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, ఇప్ప మహేష్, తలారి నర్సయ్య మరియు కుల సంఘాల పెద్దమనుషులు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ నూతన పాలకవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### - అధ్యక్షులు సబ్బు కేశవ్ ను శాలువాతో సన్మానించిన మాజీ సర్పంచ్ మెతుకు స్వరూప-స్వామి



ఎండపల్లి, మార్చి 31 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గొడిశెలపేట గ్రామం లో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ నూతన పాలకవర్గం ఏకగ్రీవం ఎన్నిక జరిగింది గొడిశెలపేట గ్రామానికి చెందిన ఆలయ కమిటీ అధ్యక్షులు గా సబ్బు కేశవ్ ఉపాధ్యక్షులు గా ఆల్క ప్రభాకర్, కోశాధికారి మేరుగు మహేందర్ కార్యవర్గ సభ్యులు గా కందాల సత్తిరెడ్డి, ఆగుల సత్తయ్య, గోపు రాకేష్, జంగ అంజి, సంద జనార్ధన్, బద్రి చెంద్రయ్య, గర్షకుర్తి శ్రీనివాస్, అరికిల్ల మహేందర్, మెతుకు రవి బద్దపురి హరీష్, గంగాధరి రవీందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అధ్యక్షులుగా సబ్బు కేశవ్ ఎన్నికైన సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మెతుకు స్వరూప-స్వామి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగిందని గొడిశెలపేట గ్రామ మాజీ సర్పంచ్ మెతుకు-స్వరూప స్వామి తెలిపారు.

## రుద్రంగి లో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



రుద్రంగి, మార్చి 31, (ప్రజాకలం ప్రతినిధి)రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని ఈద్గా వద్ద రంజాన్ వేడుకలు ముస్లింలు ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ సంఘం మండల అధ్యక్షుడు మహ్మద్ సదుల్లా మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు అందరం ఉపవాసా దీక్షలు చేస్తూ అల్లా ఆశీస్సులు పొందుతామని అన్నారు. నమాజ్ చేసిన అనంతరం ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ చెప్పుకుంటూ అలయ్ బలయ్ తీసుకొని ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రుద్రంగిలో నూతన మసిద్ నిర్మాణం చేపడుతున్నమని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారం విరాళాలు అందించాలని కోరారు. అనంతరం ఎస్ఐ అశోక్ ఈద్గా వద్దకు చేరుకొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల సహకారంతో కూలింగ్ ఫ్రీడ్జి అందజేత

భీమారం మార్చి 31 ( ప్రజాకలం ప్రతినిధి)

తమ చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సాయం చేయాలనీ ఆలోచన రాగానే ఇద్దరు అన్న చెల్లెలు భీమారం మండల కేంద్రం లోని జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలకు కొండ వరుణ్, కొండ వందన కలిసి కూల్ వాటర్ ఫ్రిడ్జ్ స్కూల్ విద్యార్థులు కోసం స్వచ్ఛందంగా అందజేశారు. మున్ముందు కూడా ఇంకా ఎన్నో రకాలుగా సహాయ అందజేస్తామని మాట్లాడారు ఈ పాఠశాలలో చదివి ఉన్నత ఉద్యోగం లో సంపాదించినా కొంతలో బడికి ఖర్చు పెట్టడం చాలా సంతోషం గా ఉందని అన్నారు ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రధానోధ్యాయులు జవ్వాజి అశోక్,చెక్కపల్లి రఘు,బస్వరాజుల రాజు, ద్యావనపల్లి రాకేష్, గంప ప్రకాష్ ఉపాధ్యాయులు రమేష్,నరేందర్,నీలిమ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఉగాది వేడుకలు

### - శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం

పెద్దపల్లి,మార్చి 31:
(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

యాదవ చారిటబుల్ ట్రస్ట్, అఖిలభారత యాదవ మహాసభ సంయుక్తంగా నిర్వహించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు,ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం మండలం లోని రంగాపూర్ గ్రామం రాధాకృష్ణ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అద్యక్షులు మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహా సభ జిల్లా అద్యక్షులు మేకల మల్లేశం యాదవ్ ఆద్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా యాదవ మహాసభ రాష్ట్ర అద్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్,జిల్లా ఇంచార్జ్ జి.కె.శేఖర్ యాదవ్, గొర్లకాపరుల సంఘం అద్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, మహేంద్రనాథ్ యాదవ్,రాష్ట్ర మండలి సభ్యుడు శిలారపు పర్వతాలు యాదవ్,గంట రాములు యాదవ్ హాజరయ్యారు.ఆదివారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ఈ వేడుకల్లో కవులు,కళాకారులచే కవి సమ్మేళనం, అర్.ఆర్ రమేష్ వేణుగానం,పిల్లల నృత్య ప్రదర్శనలు అలరించాయి.యాదవ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అద్యక్షులు మారం తిరుపతి యాదవ్,అఖిల భారత యాదవ మహా సభ జిల్లా అద్యక్షులు మేకల మల్లేశం యాదవ్ వారి సతీ మణులతో పురోహితులు శ్రీ కొండపాక శ్రీనివాసచార్యులు ఉగాది పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రవచనాలు,పంచాంగ శ్రవణం, జాతక ఫలాల విశ్లేషణ చేశారు. అనంతరం ఉగాది పచ్చడి, బక్షాలు, పులిహోర ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన యాదవులకు యాదవ చారిటబుల్ ట్రస్ట్ వారు ఉగాది పురస్కారాలను అందజేసి సత్కరించారు. ముఖ్యఅతిదులను శాలువాలతో సత్కరించి మెమోంటోలను అందజేశారు.

**పేద యాదవ విద్యార్థినికి ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ ఆర్థిక చేయూత**

పేద యాదవ విద్యార్థులకు చేయూత నందించేందుకు కెనడాకు చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ తన ఫౌండేషన్ ద్వారా చేస్తున్న కృషిని పలువురు యాదవ నాయకులు కొనియాడారు. ఇందులో భాగంగా విద్య,క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న తమ్మడవేణ స్వప్నకు,ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ అందజేసిన రూ.25 వేల నగదును యాదవ చారిటబుల్ ట్రస్ట్ నాయకులు స్వప్నకు అందజేశారు.ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ తన విద్యకు ఆర్థికంగా సహకరించిన కొలుముల దామోదర్ యాదవ్ కు అలాగే తనకు సహాయ సహకారాలు అందించిన కులపెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

**యాదవ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం**

**- యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్**

యాదవ చారిటబుల్ ట్రస్ట్ అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తోందని,ముఖ్యంగా నిరుపేద యాదవులకు సహాయం చేయడం, విద్యను ప్రోత్సహించడం,వైద్య సహాయం అందించడం,వృద్ధుల సంరక్షణ వంటి పలు సేవా కార్యక్రమాలను ఈ ట్రస్ట్ చేపడుతోందని వారి సేవలను కొనియాడారు.ఉగాది వేడుకలను నిర్వహించిన నిర్వహకులను అభినందించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.



**"ఓట్లు మనవే...సీట్లు మనవే"**

**- జిల్లా ఇంచార్జ్ జి.కె.శేఖర్ యాదవ్**

యాదవులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలని జిల్లా ఇంచార్జ్ జి.కె.శేఖర్ యాదవ్ కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు."ఓట్లు మనవే ..సీట్లు మనవే" అనే నినాదంతో యాదవులు ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.యాదవులకు రాజకీయంగా అవకాశాలు కల్పించడం ద్వారా వారి సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు.నూతన తెలుగు సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**నిరుపేద యాదవులకు అండగా యాదవ చారిటబుల్ ట్రస్ట్**

**-మారం తిరుపతి యాదవ్**

యాదవ చారిటబుల్ ట్రస్ట్ నిరుపేద యాదవులకు సహాయం చేయడానికి కట్టుబడి ఉందని ట్రస్ట్ అద్యక్షులు మారం తిరుపతి యాదవ్ చెప్పారు.ట్రస్ట్ భవిష్యత్తులో విద్యా,వైద్య రంగాలలో,వృద్ధుల సంరక్షణ తోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఉగాది వేడుకలను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు.అనంతరం ఉగాది విందు భోజనంతో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ నాయకులు,యాదవ చారిటబుల్ ట్రష్టు నాయకులు,కుల పెద్దలు,యాదవ సోదరులు,మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రాష్ట్రపతి పదవి చేపట్టిన గొప్ప విద్యావేత్త రాధాకృష్ణన్

### ఎమ్మెల్యే విజయరమణా రావు - చలివేంద్రం ప్రారంబించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి,మార్చి31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఉపాద్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి పదవీ బాధ్యతలు చేపట్టిన గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు.పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమర్ నగర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహన్ని ఆదివారం ఎమ్మెల్యే విజయ చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధా కృష్ణన్ దేశంలో అనేక యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్ గా పని చేసి స్వాతంత్ర్యం అనంతరం అనేక విద్యా సంస్కరణలు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.అయన పుట్టినరోజున దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నారని అలాంటి మహానుభావుని విగ్రహాన్ని పెద్దపల్లిలో ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లిలో నివాసం ఉంటున్న ఉపాద్యాయులందరు ఐక్యంగా పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని చేయడం



ఆహ్వానించదగిన విషయమని కితాబునిచ్చారు.అలాగే సామజిక సేవలో భాగంగా అయ్యప్ప చౌరస్తాలో పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ ఆధ్వర్యంలో మానస గంగోత్రి వాటర్ ప్లాంట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి వేగోళం సత్యనారాయణగౌడ్,మండల విద్యాధికారి సురేందర్ కుమార్,డిసిఈబి సెక్రటరీ హనుమంతు,మూల రాంరెడ్డి,చాట్ల ఆగయ్య,కార్యవర్గ సభ్యులు కేతిపెల్లి మహేందర్ రెడ్డి,తాండవరం రామస్వామి,కర్రె ప్రవీణ్,ఆలుగం కనకయ్య,కట్కూరి కిషన్ రెడ్డి,సంధి సంపత్ రెడ్డి,కర్నె రాజు,మెతుకు తిరుపతి,మునగంటి ఫణిందర్,సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాన్ని అందుకున్న రాష్ట్ర అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యులు

### - శాలువాతో సన్మానించిన ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

ఎండపల్లి, మార్చి 31: ( ప్రజా కలం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యులు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులైన జక్కాపురం నారాయణ స్వామి ఉగాది పురస్కారాల్లో బాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో దేవాదాయ ధర్మ ఆదాయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 45 మంది అర్చకులను ఎంపిక చేసి ఉగాది పురస్కారాలను ప్రభుత్వం తరపున అందజేశారు. ఉగాది పురస్కారాలకు ఎంపికైన అర్చకులకు ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ దేవదాయ ధర్మదాయ శాఖ నుండి రూ.10వేల రూపాయల నగదు పురస్కారాన్ని అందించి శాలువా తో సత్కరించారు. ఉగాది పురస్కారాల్లో



అవకాశం కల్పించిన మంత్రి కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, అర్చక జేఏసి అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ, ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్ అసిస్టెంట్ కమీషనర్ కృష్ణవేణికి జక్కాపురం నారాయణ స్వామి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయిన గౌతమి

ఎండపల్లి, మార్చి 31 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని గుల్లకోట గ్రామానికి చెందిన వంగపల్లి గౌతమి మార్చి 09వ తేదీ అధివారం రోజున హ్యాండ్ బాల్ అసోసియేషన్ తెలంగాణ ( హెచ్ఏఐ )ఆద్వర్యం లో హైదరాబాద్ ఎల్ బి స్టేడియం లో జరిగిన సెలెక్షన్ ట్రయాల్స్ సీనియర్ ఉమెన్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వడ్లూరి రాజేందర్, జిట్టబోయిన శ్రీను,



తెలిపారు. తను ఏప్రిల్ 01 నుండీ 04 వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం హత్రాస్ లో జరిగే 53 వ జాతీయస్థాయి సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ పోటీల లో పాల్గొంటుంది. తన ఎంపిక పట్ల మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు ఎంఈఓ గుండేటి రామచంద్రం మాజీ సైనికులు మూదుగంటి వెంకటరమణారెడ్డి ఓజ్జల మహేష్, ఎండి ఆఫీజ్, ట్రెసిలర్ శ్రీను, సంయుక్త కార్యదర్శి అశోక్, సీనియర్ క్రీడాకారులు బాస మహేష్ జైనపురం సాయికుమార్, మౌనిక, సన ప్రజా ప్రతినిదులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

### - ముస్లిం సోదరులను కలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి





జగిత్యాల: ప్రతినిధి మార్చి 31 (ప్రజా కలం) జగిత్యాల పట్టణంలో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని ఈద్గా మైదానంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరుల ప్రార్థనల అనంతరం కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముస్లిం సోదరులను కలుసుకొని పండగ శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట. మాజీ కౌన్సిలర్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ఈద్గా మైదానంలో రంజాన్ ప్రార్థనల అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముస్లిం మైనార్టీ సోదరులను ఆలింగనం చేసుకుని పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్,గోలి శ్రీనివాస్, క్యదసు నాగయ్యా,బాలే శంకర్,పంబాల రాంకుమార్,దుమాల రాజ్ కుమార్, శరత్ రావు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖుతుబ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సుజిత్ రావు

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 31 (ప్రజాకలం):

రంజాన్ పర్వదినం సందర్భంగా టీపీసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాష, పాత్రికేయుడు మహ్మద్ అజీమ్ లకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖుతుబోద్దిన్ నివాసానికి వెళ్లి పండగ సంబరాలలో పాల్గొన్నారు. ముజీబ్ రహీముద్దీన్ రిజ్వాన్ అన్ను ఆబుజర్ వారితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,మల్లాపూర్ మండల ఫిషర్మన్ అధ్యక్షులు రొడ్డ రాజు, వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్,కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాకలం
మంగళవారం, ఏప్రిల్ 01, 2025


# కశ్మీర్ కనుమరుగేనా

భారతదేశానికి తలమానికగా ఉన్న కశ్మీర్ త్వరలోనే కనుమరుగు అవుతుందా..? అక్కడి వాతావరణం చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. కశ్మీర్ కింద భూమి అపాయం అంచులో కొట్టుమిట్టాడుతోంది. కాలం గడుస్తున్న కొద్దీ.. కశ్మీర్‌లో పరిస్థితులు ఏవీ కలిసిరావడం లేదు. రాజకీయం, పర్యావరణం.. ఏదీ కశ్మీర్‌ను కాపాడే కండీషన్‌లో లేవు. ఒకవైపు అభివృద్ధి పేరుతో పర్యావరణం పాడైపోతుంటే.. మరోవైపు, భూమిపై పెరుగుతున్న వాతావరణ మార్పు కశ్మీర్ ఊపిరిని స్లోగా మింగేస్తుంది. వెరసి, చల్లని ప్రదేశం కాస్తా సెగలు కక్కుతోంది. కశ్మీర్‌ని చూడని వాళ్లు ఎవరైనా ఉంటే.. త్వరగా వెళ్లి చూసేయండి. ఎందుకంటే, ఇంకొన్ని సంవత్సరాల్లో కశ్మీర్ ఇప్పుడు అనుకుంటున్నంత అద్భుతంగా ఉండకపోవచ్చు. అందమైన మంచు అంతా కరిగిపోయి.. మనం రెగ్యులర్‌గా చూసే కొండలా రాళ్లు రప్పలు మట్టితోనే కనిపించొచ్చు. ఇంకా లేదంటే.. అసలు కొండలన్నీ కూలిపోయి, అల్లకల్లోలంగా మారొచ్చు. పచ్చని భూమి, రహదారులు, వంతెనలన్నీ కుంగిపోయి భారీ గోతులే మిగలొచ్చు. విపరీతమైన భూకంపాలు, దారుణమైన ఉప్పెనలతో కశ్మీర్ కళ తప్పి పోవచ్చుఅవును.. వినడానికి చాలా కష్టంగా ఉన్నా.. జమ్మూ కశ్మీర్ భూమి కింద పెద్ద అపాయం దాగుంది. స్లో పాయిజన్‌లా అది ఆ ప్రాంతంలో భూమి బలాన్ని నీరుగారుస్తుంది. ఫలితంగా.. ఇంకొన్ని సంవత్సరాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్‌లో భూమి ద్రవంగా మారి, కుంగిపోయే ప్రమాదం ఉంది. కశ్మీర్ హిమాలయాల్లో శాశ్వతంగా పరుచుకున్న మంచు ప్రస్తుతం సాధారణం కంటే అత్యంత ఎక్కువగా కరగడం మొదలయ్యింది. ఇది ఒక ప్రత్యేకమైన పర్యావరణ ముప్పుగా మారుతుందని ఇటీవలి అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.అందంగా పరుచుకున్న ఈ శాశ్వత మంచు కరిగిపోవడం వల్ల.. పర్వత ప్రాంతంలోని 193 కిలో మీటర్ల మేర ఉన్న రోడ్లు.. 2 వేల 415 గృహాలు.. 903 ఆల్పైన్ సరస్సులు.. 8 జలవిద్యుత్ ప్రాజెక్టులకు ముప్పు పొంచి ఉందని ఒక కొత్త అధ్యయనంలో పరిశోధకులు కనుక్కున్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని భూమి కింద కనీసం రెండు సంవత్సరాలుగా నిరంతరం ఘనీభవించిన నేల, అవక్షేపాలు, రాతి మొదలైన వాటితో ఏర్పడిన పెర్మాఫ్రాస్ట్ ఉంది. మంచు గడ్డలా ఘనీభవించిన ఈ భూమిపైన శాశ్వతంగా మంచు కప్పబడి ఉంటుంది. ఈ మంచులో ఎక్కువ భాగం అనేక సహస్రాబ్దాలుగా అలాగే ఉంది.అయితే, ఈ అధ్యయనంలో భాగంగా.. 2002 నుండి 2023 వరకు ఉపరితల ఉష్ణోగ్రతల ఎలా ఉన్నాయో తెలుసుకోడానికి ఉపగ్రహ డేటాను విశ్లేషించగా ఈ విషయం వెల్లడయ్యింది. 21 సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరానికి 56కి పైగా చిత్రాలను పరిశీలించారు పరిశోధకులు. మొత్తం 11 వందల 76 భూ ఉపరితల ఉష్ణోగ్రత చిత్రాల డేటాసెట్ ద్వారా ఒక అంచనాకు వచ్చారు. ఈ డేటా మోడిస్ అని పిలిచే టెర్రా, ఆక్వా ఉపగ్రహాలపై ఉన్న నాసా సెన్సార్ నుండి సేకరించింది. అయితే, ఈ చిత్రాల్లో ప్రతి పిక్సెల్ 1 చదరపు కిలో మీటర్ల వైశాల్యాన్ని చూపిస్తుంది. ఈ ప్రకారం.. జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లోని సుమారు 222,236 పిక్సెల్‌లను విశ్లేషించారు.సాధారణంగా చెట్లు ఎక్కువగా ఉండటం వల్ల సూర్య కిరణాలు శాశ్వత మంచుపై పడి, దాన్ని కరిగించకుండా రక్షిస్తాయి. అలాగే, భూకంపాల వంటి సహజ ప్రక్రియలను నియంత్రిస్తాయి. అయితే, అభివృద్ధి పేరుతో భారీగా ఆనకట్టల నిర్మాణం, రోడ్లు వేయడం, కొండలను తొలుస్తూ టన్నెల్స్ నిర్మించడం, ఈ ప్రాంతంలో భారీగా పెరిగిన పర్యాటకం.. ముఖ్యంగా, 370 రద్దు తర్వాత పెరిగిన రియల్ ఎస్టేట్.. వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా పశ్చిమ హిమాలయాలు ప్రమాదంలో పడినట్లు తెలుస్తోంది. కశ్మీర్ నేలపై ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ ఆ ప్రాంతంలోని శాశ్వత మంచు స్థిరత్వం ప్రశ్నార్థకంగా మారిందని అధ్యయనాలు చెబుతున్నాయి.ఇక, సిక్కింలోని దక్షిణ లోనాక్ సరస్సు, అక్టోబర్ 2023లో ఇలాంటి పరిస్థితులలోనే భారీ నాన్–ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్‌ని ఎదుర్కొంది. సరస్సు చుట్టూ శాశ్వత మంచుతో నిండిన పదార్థంతో కూడిన మొరైన్‌లు ఉన్నాయి. కాలక్రమేణా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు క్షీణించిన ఈ శాశ్వత మంచు వల్ల కొండవాలు పూర్తిగా కూలిపోయింది. ఇలా శాశ్వత మంచు క్షీణత వల్ల భూగర్భ జలాలు, నది నీటి లభ్యత కూడా ప్రతికూల ప్రభావాలకు లోనయ్యే అవకాశం ఉంది. ఇక, రాతి హిమానీనదాల రూపంలో శాశ్వత మంచు, నది ప్రవాహానికి దోహదం చేస్తుంది.కొన్ని ప్రాంతాల్లో అయితే, దాని క్షీణత నదుల మూల ప్రవాహాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, భారతదేశంలో ఈ ప్రభావాలను ఖచ్చితంగా గుర్తించడానికి సమగ్ర అధ్యయనాలు ఇప్పటి వరకూ జరగలేదు. కాబట్టి, ఈ విషయంపై ఖచ్చితమైన ప్రకటనలు ఇప్పుడప్పుడే చేయలేమన్నది పరిశోధకుల అభిప్రాయం. అయితే, ఒక్కటి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. శాశ్వత మంచుకు వస్తున్న ఈ నష్టం వల్ల కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది.ఈ శాశ్వత మంచును పరిరక్షించడం కోసం ఇప్పటికే ప్లాన్ చేసిన రోడ్లను ఆపకపోయినప్పటికీ.. భవిష్యత్‌లో ప్లాన్ చేసే నిర్మాణాలను శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో నిర్మించకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణ పరంగా పెళుసుగా ఉండే ప్రాంతాల్లో స్థిరమైన నిర్మాణాలు చేపట్టకపోవడం మంచిదని అంటున్నారు. ఇక, జలవిద్యుత్ విద్యుత్ ప్రాజెక్టుల వంటి భారీ ప్రాజెక్టులకు పర్యావరణ ప్రభావాలు ఎలా ఉంటాయనే అంచనాలు వేస్తున్నప్పటికీ.. అవి నాన్–ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్‌కి, ఇతర క్రయోస్పిరిక్ ప్రమాదాలను తెస్తాయా లేదా అనేది కూడా పరిశీలించాలనే సూచనలు ఉన్నాయి. ఎందుకంటే, గతంలో జరిగిన పెద్ద విపత్తుల తర్వాతే ఈ శాశ్వత మంచు సంబంధిత ప్రమాదాల గురించి అవగాహన పెరిగింది. గతంలో, నాన్–ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్‌లు ప్రధానంగా నేపాల్‌లో సంభవించేవి. అయితే, కేదార్‌నాథ్ విపత్తు, దక్షిణ లోనాక్ సరస్సు విస్ఫోటనం, లడఖ్‌లో జరిగిన సంఘటనలు ఇప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాయి.రాబోయే ప్రమాదాన్ని తగ్గించడానికి.. పరిశోధకులు చెబుతున్న సూచనలు పాటించడం చాలా కీలకమని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో దీన్ని తక్షణమే అమలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే, శాశ్వత మంచు అధికంగా ఉన్న ప్రాంతాలలోని ఇళ్లు.. పలు స్థాయిల్లో ప్రమాదం ఎదుర్కొనే అవకాశం ఉంది. లడఖ్‌లో, శాశ్వత మంచు ఉన్న నిటారైన కొండవాలుల్లో ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి.వీటికి ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండొచ్చు. అలాగే, లడఖ్‌లోని మిలటరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా ప్రమాదంలో ఉన్నాయి. కాబట్టి, కశ్మీర్, లడఖ్‌లో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం జాతీయ భద్రతకు కూడా ఆందోళనలను కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో.. అనేక వ్యూహాత్మక రోడ్లు.. శాశ్వత మంచు మండలాల గుండా వెళతాయి. అలాంటి చోట.. శాశ్వత మంచు కరిగిపోతే.. రోడ్లు కుంగిపోయి కనెక్టివిటీకి కూడా తీవ్రమైన అంతరాయాలు ఏర్పడతాయనడంలో సందేహం లేదు.ఈ డేటా లాగర్లు ఉపగ్రహ డేటాను క్రమపద్ధతిలో విశ్లేషించడంలో.. ఏవైనా మార్పులు ఉంటే వాటిని గుర్తించడంలో కూడా సహాయపడతాయి. శాశ్వత మంచును పర్యవేక్షించడంలో ఇవి మరింత ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తాయి. కాబట్టి, కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ప్రభుత్వం దీని దిశగా చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణాన్ని కాపాడుకోడానికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన చేయాలని కూడా చెబుతున్నారు.

## ఈద్గా వద్ద ముస్లింలు శుభాకాంక్షలు తెలిపిన లింగారెడ్డి

మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాకలం): కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగోనీ బాలయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు ఖమ్మం నాగరాజు, సంపంగి సాయికుమార్, కత్తుల పవన్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు

- మసీదులు, ఈద్గాల వద్ద ముస్లిం మైనార్టీల ప్రత్యేక ప్రార్థనలు
- ముస్లిం మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు













మెట్ పల్లి, (కోరుట్ల) ప్రతినిధి మార్చి 31 (ప్రజా కలం) : మెట్ పల్లి, కోరుట్ల పట్టణాల్లో సోమవారం రంజాన్ పండుగను ముస్లిం మైనార్టీ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. రెండు పట్టణాల్లోని మసీదుల్లో, పట్టణ శివారుల్లోని ఈద్గాల వద్ద ముస్లిం మైనార్టీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేడుకల్లో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, డాక్టర్ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి చంద్రశేఖర రావు, కిషోర్, కొమిరెడ్డి శీను, బుచ్చిరెడ్డి, ఆకుల ప్రవీణ్, వెంకటేశ్, ఓజ్జల శీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జట్టి లింగం, కొమిరెడ్డి కరం,మాజీ సర్పంచ్ పూదరి నర్సాగౌడ్, ఎర్రోళ్ల హనుమాన్లు, నామ రాజయ్య, మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, పుప్పాల లింబాద్రి, మున్సిపల్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ రత్నాకర్ తదితరులు హాజరై పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రజా ప్రతినిధులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ముస్లిం మైనార్టీలు, ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. మెట్ పల్లిలో రంజాన్. ఈ కార్యక్రమంలోతదితరులు,మైనారిటీ నాయకులు, షేక్, ముహమ్మద్ సోహెల్ పటేల్ తో పాటు పలువురు ముస్లింలు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. పట్టణంలో రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత మైనార్టీ పెద్దలు, మత గురువులు తదితరులు పాల్గొన్నారు. కాగా రంజాన్ పండుగను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెట్ పల్లి డీఎస్పి రాములు ఆధ్వర్యంలో సీఐ అనిల్, ఎస్సై కిరణ్ ఎస్సై 2 రాజు నాయక్ సిసిఎస్ ఎస్సై రవీందర్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పరువు హత్య కాదు..కుట్రపూరిత హత్య

- సాయి కుమార్ హంతకులను కఠినంగా శిక్షించాలి
- కేసు విచారణకి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి
- మృతుని కుటుంబానికి రూ. కోటి ఎక్స్ గ్రేషియో చెల్లించాలి
- పౌరహక్కుల, ప్రజా సంఘాల డిమాండ్



పెద్దపల్లి,మార్చి 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో మార్చి 27న ప్రేమ పేరుతో హత్య కాబడ్డ పూరెళ్ళ సాయి కుమార్ ది పరువు హత్య కాదని, కుట్రపూరితంగా చేసిన హత్యేనని పౌరహక్కుల, విప్లవ రచయితల సంఘం,తెలంగాణ ప్రజా ఫ్రంట్, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు ఆరోపించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం మృతుని కుటుంబ సభ్యులతో వివరాలు సేకరించారు.అనంతరం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి,దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ సుదర్శన్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ ముప్పిరితోట గౌడ కులంకు చెందిన పూరెళ్ల పరుశరాములు–జ్యోత్స్నల కొడుకు సాయి కుమార్ పదవ తరగతి పూర్తి చేసి డ్రైవర్ గా పనిచేస్తున్నాడని,అదే గ్రామం ముదిరాజ్ కులానికి చెందిన ముత్యం సమత–సదయ్యల కూతురు గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారని నిజనిర్ధారణ తేలిందని వివరించారు.ఈ ప్రేమ వ్యవహారం ఇరు కుటుంబాల సభ్యులకు,గ్రామస్తులకు ముందే తెలుసున్నారు.అమ్మాయి చదువు పూర్తయిన తర్వాత పెళ్లిచేసుకుందాం అని అనుకుంటున్న క్రమంలో ప్రేమ వ్యవహారం, పెళ్లి ఇష్టం లేని అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య,సమత,రంగాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయి మేన మామ సిద్ద సారయ్య,అదే గ్రామానికి చెందిన చీకటి మల్లయ్య అతని కొడుకు చీకటి హరీష్ ల ప్రోద్భలంతో హత్యకు కుట్రాపన్నారని పేర్కొన్నారు. స్నేహితులతో కలిసి తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సాయి కుమార్ ను విచక్షణ రహితంగా గొడ్డలితో నరికి చంపారని తమ విచారణలో తేలిందన్నారు.గతంలో రెండు సార్లు సాయి కుమార్ పై దాడి జరిగినా పోలీసులు స్పందించలేదని,హరీష్ కు తన కూతరును ఇచ్చి పెళ్లి జరిపించాలని కుట్రతో సాయి కుమార్ ను చంపారని ఇది ముమ్మాటికీ పరువు హత్య కాదన్నారు.ప్రేమ పేరుతో జరిగిన ఈ హత్యను పౌరహక్కుల సంఘం,విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్,దళిత లిబరేషన్ ఫ్రంట్ లుగా ప్రజా సంఘాలుగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య – సమత,మేనమామ సిద్ద సారయ్య,చీకటి మల్లయ్య,హరీష్ లలో ముగ్గురిని మాత్రమే అరెస్ట్ చేసారని కీలక వ్యక్తులు చీకటి మల్లయ్య,హరీష్ లను ఇంత వరకు అరెస్ట్ చేయలేదని వారు ఆరోపించారు.సమాజంలో ప్రేమ,కులం,మతం పేరుతో జరిగే పరువు హత్యలు,దాడుల నివారణకు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజలు,యువత, విద్యార్థులలో మార్పు తీసుకురావడం కోసం గ్రామ,మండల,జిల్లా స్థాయి వరకు ప్రజలు,ఉన్నతాధికారులు పోలీసులు, ప్రజాసంఘాలతో ఒక కమిటీ ఏర్పాటు చేసి ఈ సమస్యలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని డిమాండ్ చేశారు. అధికార,ప్రతి పక్ష పార్టీలు ఈ ఘటనలకు భాద్యత వహించాలన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ముప్పిరితోట ఘటనపై సమగ్ర విచారణ జరిపించి హంతకులను కఠినంగా శిక్షించాలని,మిగితా ఇద్దరినీ వెంటనే అరెస్ట్ చేయాలన్నారు.కేసు విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేయాలని,సాయి కుమార్ కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్,విప్లవ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం నాయకులు బొంకూరి లక్ష్మణ్,ఎన్.సత్యనారాయణ,పుట్ట రాజన్న,రెడ్డిరాజుల సంపత్ పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



పెద్దపల్లి,మార్చి 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పవిత్ర రంజాన్ వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి.సోమవారం పెద్దపల్లి పట్టణ శివారులోని చందపల్లి ఈద్గా వద్ద ముస్లీంలు ఉదయం 9గంటలకు సామూహిక ఈదుల్ ఫితర్ రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏసీపీ కృష్ణ యాదవ్ పూర్తి స్థాయిలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయగా,సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్ఐ లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షించారు.చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనెందుకు వేలాదిగా తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది.పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లీంలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పిలుపునిచ్చారు.చందపల్లి ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే విజయరమణా రావు తోపాటు కాంగ్రెస్ నాయకులు,ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్

- ముస్లిం సోదరుల తో సామూహిక ప్రార్థనల కార్యక్రమం లో పాల్గొన్న అడ్లూరి

ఎండపల్లి, ధర్మపురి మార్చి 31 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లో పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం రోజున ధర్మపురి పట్టణంలోని స్థానిక ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద గల వక్స్ బోర్డు స్థలంలో ఏర్పాటు చేసిన ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనల కార్యక్రమం లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు అనంత రం ధర్మపురికి చెందిన ముజ్జు కంటి వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భగా మైనార్టీ సోదరులు వక్స్ బోర్డ్ స్థలం గురించి నా దృష్టికి తీసుకురావడం జరిగింది ఇట్టి విషయాన్ని వక్స్ బోర్డ్ చైర్మెన్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరి ష్కరానికి కృషి చేస్తామని అదే విధంగా అర్హులైన ప్రతి పేదవారికి యువ వికాసం కింద రుణాలు అందిస్తామని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

మంగళవారం, ఏప్రిల్ 01, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి



## గుండు మల్లన్న స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి



గొల్లపెల్లి మార్చి 31 ప్రజా కలం ప్రతినిధి గొల్లపెల్లి మండలం తిర్మలాపూర్ గ్రామంలో ఉన్న స్వయంభు గుండుమల్లన్న స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు విప్ లక్ష్మణ్ కుమార్ కు శాలువాతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు జాతర ఉత్సవాలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణ మధ్య ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులు ఒగ్గు పూజారులు సమక్షంలో పట్నాలు వేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం తిర్మలాపూర్ పిడి రైతు పరస్పర సహాయ సహకార సంఘ నూతన భవనాన్ని మండల నాయకులతో కలిసి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్,కాశ గంగాధర్, మాజీ సర్పంచ్ ఎరవేణి రమేష్, జిల్లా అనిల్, హరికిరణ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈర్ల లక్ష్మి కుటుంబానికి ఆశా వర్కర్ల చేయూత

### - రూ.22 వేల నగదును అందజేసిన ఆశావర్కర్లు



పెద్దపల్లి,మార్చి 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆశా వర్కర్ గా 20 ఏళ్లుగా సేవలు అందిస్తున్న ఈర్ల లక్ష్మి (40) మార్చి 23న అనారోగ్యంతో కన్నుమూశారు.పెద్దపల్లి మండలం గుర్రాంపల్లికి చెందిన లక్ష్మికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. లక్ష్మి మృతితో ఆమె కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.ఈ నేపథ్యంలో తోటి ఆశా వర్కర్లు కలిసి లక్ష్మి కుటుంబానికి రూ. 22 వేల నగదును మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే,ప్రభుత్వం కూడా ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని,వారికి నివాసానికి ఇల్లు కల్పించాలని ఆశా వర్కర్లు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు అనవేన స్వరూప, పీహెచ్ సీ అధ్యక్షురాలు దగ్గుల శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి పద్మ, పీహెచ్ఓ అధ్యక్షురాలు తిట్ల ప్రేమలత, పొన్నాల రాధిక,గడ్డం స్వరూప,తుపురి రమాదేవి,పెర్క లక్ష్మి,సముద్రాల పద్మ, రోడ్డ పద్మ, కేసరి మానస తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు



గొల్లపెల్లి మార్చి31 ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండలం చిల్వకోడూరు గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం నిర్వహించారు. ఈ రథాన్ని డప్పు చప్పుళ్ళు , మేళ తాళాలతో మధ్య హనుమాన్ స్వాములు రథాన్ని లాగుతూ ముందుకు సాగారు ఆలయం నుండి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించిన రథోత్సవాన్ని చూడటానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దాసరి తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ సింగారపు కొమురయ్య,పరందాములు, శివకుమార్ ,సత్తయ్య నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న సుజిత్ రావు



మల్లాపూర్ మార్చి 31 ( ప్రజా కలం ప్రతినిధి) పవిత్రమైన రంజాన్ వేడుకల్లో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పాల్గొన్నారు. కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో తన వ్యక్తిగత సహాయకులు అన్వర్ ఏర్పాటు చేసిన తేనీటి విందు లో పాల్గొన్నారు.. ఇట్టి కార్యక్రమం లో మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు కొమ్ముల చిన్నా రెడ్డి,ఫిషెర్మెన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మారుతి,మామిడి రాజశేఖర్ రెడ్డి, లోక ప్రతాప్,ఇప్పపెల్లి గణేష్,రాజేందర్,అశోక్,వినోద్,శ్రీకాంత్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి పైన ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్

ఎండపల్లి మార్చి 31 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూరు మండల కేంద్రం నుండి రాయపట్నం వరకు ప్రధాన రహదారి నడుస్తున్న ప్యాచ్ వర్క్ ను పరిశీలించిన ప్రభుత్వ విప్ ధర్మారం మండల పర్యటన ముగించుకొని ధర్మపురి వెళ్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మార్గ మధ్య లో వెల్గటూర్ నుండి రాయపట్నం వరకు గల ప్రధాన రహదారి పైన 4 కోట్ల రూపాయలతో జరుగుతున్న ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్యాచ్ వర్క్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పనులు పూర్తి అయ్యే వరకు అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ప్రజలకు వాహనదారులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.



## ఐక్యత చాటిన యాదవులు


### - విశిష్ట సేవలకు సత్కారం..అవార్డుల ప్రదానం



పెద్దపల్లి,మార్చి 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

విశ్వావసు ఉగాది సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ,యాదవ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా పెద్దపల్లిలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న యాదవులకు ఉగాది అవార్డులను అందజేసి సత్కరించారు.కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్,యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్,ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్,సాంస్కృతిక మహాసభ కన్వీనర్ మంద భాస్కర్ యాదవ్,యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్ తదితరులు విజయవంతంగా నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.హైదరాబాద్ నుండి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్,ప్రధాన కార్యదర్శులు జెకె శేఖర్ యాదవ్,పోచబోయిన శ్రీహరి యాదవ్,జాతీయ కౌన్సిల్ మెంబెర్స్ సందనవేణి మహేందర్ యాదవ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే, కార్యక్రమానికి సహకరించిన చిలారపు పర్వతాలు యాదవ్,గంట రాములు యాదవ్,దావేణి పోచం యాదవ్,నర్ర రమేష్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.సమిష్టి కృషితో అవార్డుల ప్రదానం,ఉగాది వేడుకలు,పంచాంగ శ్రవణం,భక్షాలు,ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమంలో పాల్గొని యాదవులు ఐక్యత చాటి విజయవంతం చేశారని కొనియాడారు. గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం, యోప,మహిళా సంఘం,గ్రాడ్యుయేట్ అసోసియేషన్,యువజన విభాగం,విద్యార్థి విభాగం,అన్ని మండలాల అధ్యక్షులందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించి ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## జాతరకు ముస్తాబైన శ్రీ వేంకటేశ్వరస్వామి



గొల్లపెల్లి మార్చి 31 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపెల్లి మండలం వెనుగుమట్ల- బొంకుర్ గ్రామాల శ్రీవెంకటేశ్వరస్వామి జాతరహో ఉత్సవాలకు ముస్తాబైంది.భక్తుల కోరినకొర్కెలు తీర్చే కొంగుబంగారమై శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి.ప్రతి సంవత్సరం లాగే ఉగాది తర్వాత నూతన సంవత్సరంలో బ్రహ్మోత్సవాలు స్వస్తి శ్రీ విశ్వావసునామ సం, చైత్ర శు,పంచమి తేది.02-04-2025 బుధవారం ఉదయం అభిషేకం, కల్యాణం ,సాయంత్రం పల్లకిసేవ గురువారం డోలోత్సవం, రథోత్సవం శుక్రవారం శావ ,ఎడ్ల బండ్లు తిరగటం,ఏకాంత సేవ ఎడ్ల బండ్ల పోటీలు జరుగనున్నాయి. ఎడ్ల బండ్ల పోటీలలో గెలుపొందే వారికి దాతలు బహుమతులు ప్రధానం చేయనున్నారు ప్రథమ బహుమతి 4గ్రాముల బంగారం,ద్వితీయ బహుమతి 2గ్రాముల బంగారం ,తృతీయ బహుమతి 4తులాల వెండిని పోటిలలో గెలూపొందిన వారికి అందజేయనున్నారు . ఈ జాతరకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొననున్నారు జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ అర్చకులు అధికారులు తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు భక్తులకు ఆలయంలో చలువ పందిళ్ళు,నీటి వసతిహో అన్నదాన కార్యక్రమం కలిపిస్తున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు.బ్రహ్మోత్సవాల జాతర పోస్టర్ ను ఆలయ చైర్మన్ తో పాటు నాయకులు ఆవిష్కరించారు. ఈ జాతర ఉత్సవాలకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని నాయకులు ఆహ్వానించారు.

## ఘనంగా రంజాన్ ఈద్ వేడుకలు

### - వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



ఎండపల్లి మార్చి 31: ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ ఎండపల్లి మండలాల వ్యాప్తంగా సోమవారం ముస్లింలు పవిత్ర రంజాన్ పండుగ పర్వ దినం ను పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గుల్లకోట, అంబారి పేట, పాతగుడూర్, శాఖపూర్, జగదేవ్ పేట గ్రామాల్లోని ఈద్గాల వద్దకు ఉదయాన్నే చేరుకుని ఈద్ ప్రార్థన లు (నమాజ్) నిర్వహించా రు 30 రోజుల కఠోర ఉపవాస దీక్షలు (రోజ) ముగింపు, నెలవంక దర్శనం మరుసటి రోజు రెండింటి కలయికతో రంజాన్ ఈద్ ను జరుపుకోవడం ప్రత్యేకత. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ఇమామ్ లచే పవిత్ర ఖురాన్ గ్రంథంను అనుసరించి రంజాన్ ఈద్ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి, మహ్మద్ ప్రవక్త చూపిన భాటలో శాంతియుత వాతావరణం లో జీవనం సాగించి సాటి వారి పట్ల ప్రేమ, దయ, కరుణ, సేవాగుణం కల్గిఉండాలని సూచించారు. అనంతరం ఒకరి నొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు ప్రతి యేటా ముస్లింలు ఆనందంగా జరుపునే ఈద్ ఈసారి వక్ఫ సవరణ బిల్లు 2024 ఆందోళనకు గురి చేయడం తో ఆ బిల్లును ముస్లింలు ముక్తకంఠం తో వ్యతిరేకిస్తూ ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు దేశ వ్యాప్త నిరసన లో భాగంగా పలు చోట్ల నల్ల రిబ్బన్ లతో నిరసనలు తెలిపి, కేంద్ర ప్రభుత్వం పునరా లోచించి బిల్లును తక్షణమే రద్దు చేయాలని ముస్లింలు డిమాండ్ చేశారు. దీనిపై పలువురు మత పెద్దలు స్పందిస్తూ వక్ఫ సవరణ బిల్లు మతపరమైన హక్కులకు భంగం కలిగించడంతో పాటు వక్ఫ ఆస్తుల రక్షణకు విఘాతం కల్గించి, వక్ఫ స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల తాజా మాజీ మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, మజీద్ సదర్స్ ఫకీరోద్దిన్, అబ్దుల్లా, అనీఫ్, రషీద్, నసిరుద్దీన్, సోను, అల్లీ సాబ్, మత పెద్దలు మహ్మద్ సలీం, రఫీ, తాజ్, నాసర్, రహీం, ముస్తాఫ, హాఫీజ్, హైదర్, హుస్సేన్, షరీఫ్,ఖాసీం,నజీర్,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా గుట్టురట్టు

### ఆరుగురి అరెస్టు..ఐదు వాహనాలు స్వాధీనం - ఎస్ఐ సులువ వెంకటేష్



కాల్వశ్రీరాంపూర్,మార్చి 31:(ప్రజాకలం ప్రతినిధి)కాల్వశ్రీరాంపూర్ మండలం చిన్నరాత్ పల్లి శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరుగురిని సోమవారం పోలీసులు అరెస్టు చేశారు.వారి నుండి నాలుగు ట్రాక్టర్లు,ఒక జేసీబిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సులువ వెంకటేష్ తెలిపారు.ఎస్సై వెంకటేష్ వెల్లడించిన వివరాల ప్రకారం,మార్చి 30న రాత్రి 7:30 గంటల సమయంలో చిన్నరాత్ పల్లి శివారులో కొందరు వ్యక్తులు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుల్ జంగ సంపత్ మరి కొంత మంది పోలీస్ సిబ్బంది కలిసి గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిన్న సంపత్ ఆదివారం రాత్రి 7:45 గంటల సమయంలో చిన్నరాత్ పల్లి శివారుకు చేరుకున్నారు.అక్కడ అక్రమంగా ఇసుక తరళిస్తున్న నాలుగు ట్రాక్టర్లు,ఒక జేసీబీ ని గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారు దుగ్యాల క్రాంతి కుమార్,దాసరి యుగేందర్,గుడాల రాజేష్,ఒడ్డి సదయ్య,దారంగుల రాజ్ కుమార్,బత్తిని వెంకటేష్ లుగా గుర్తించామని వీరంతా చిన్నరాత్ పల్లి,కాల్వశ్రీరాంపూర్,ధర్మారం గ్రామాలకు చెందినవారని ఎస్సై పేర్కొన్నారు.హుస్సేన్మియా వాగు సమీపంలో జెసిబి సహాయంతో ట్రాక్టర్లలో ఇసుకను లోడ్ చేసి,అధిక లాభాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు వారు అంగీకరించినట్లు ఎస్సై తెలిపారు.వారికి ఎటువంటి బిల్లులు,అనుమతులు లేవని తెలిపారు.నాలుగు ట్రాక్టర్లు,ఒక జేసీబిని స్వాధీనం చేసుకుని,ఆరుగురు నిందితులను అరెస్టు చేశామన్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## పద్మశాలి ఎన్నికలు ఏకగ్రీవం

### - ఆత్మకూర్ - మెట్ పల్లి పద్మశాలి సంఘ అధ్యక్షులుగా నడికట్ల సత్యనారాయణ



మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 7 (ప్రజాకలం) :ఆత్మకూర్ – మెట్ పల్లి పద్మశాలి సంఘంలో సోమవారం నిర్వహించిన ఎన్నికలలో సంఘ సభ్యులు అందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నడికట్ల సత్యనారాయణ ను మూడవసారి అధ్యక్షులు ఎన్నుకున్నారు.వారితోపాటు వారి కార్యవర్గం శాశ్వత గౌరవ అధ్యక్షులుగా బండి గంగాధర్,ఉపాధ్యక్షులుగా గంగుల అంజయ్య, బండి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా మ్యాన లింబాద్రి, కోశాధికారిగా మ్యాన ప్రసాద్,సహాయ కార్యదర్శిగా గుజ్జేటి విజయ్, పంచ కమిటీ సభ్యులుగా నడికట్ల రమేశ్, చిలివేరి విద్యాసాగర్, బాస నరేందర్, రాపెల్లి రవి, గుంటుక రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



మెట్ పల్లి: ప్రతినిధి మార్చి 31 (ప్రజా కలం) రంజాన్ పండుగ పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి కరం, పలువురు మైనార్టీ నాయకులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, ఎర్రోళ్ల హనుమాన్లు, నాయకులు పాల్గొన్నారు.

## గాండ్ల తిలకుల వధూవరుల పరిచయ వేదిక

### - ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహణ
### - పరిచయ వేదిక కన్వీనర్ డాక్టర్ లెక్కల నగేష్



పెద్దపల్లి,మార్చి 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గాండ్ల తిలకుల వధూవరుల పరిచయ వేదిక ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు పరిచయ వేదిక కన్వీనర్ డాక్టర్ లెక్కల నగేష్ తెలిపారు.ఈ సువర్ణ అవకాశాన్ని రాష్ట్రంలోని గాండ్ల కుల బంధువులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అఖిల గాండ్ల తిలకుల మహిళా సంఘం మరియు గాండ్ల తెలికుల దేవ తిలకుల యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి పల్లెకు,ప్రతి గడపకు ఈ సమాచారం చేరేలా కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల గాండ్ల తిలకుల మహిళా సంఘం నాయకులు వెన్నంపల్లి లక్ష్మి,పోతునూరి స్వప్న,నూనె ఉత్పత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కం మారుతి,రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు బొల్లం ఉమాశంకర్,సీనియర్ పాత్రికేయులు వెన్నంపల్లి శ్రీనివాస్,నర్మెట శేఖర్,గానుగ వేదిక నాయకులు బొల్లం అనిల్,వెన్నంపల్లి శరత్,వెన్నంపల్లి మల్లన్న,వెన్నంపల్లి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు యువ సంకల్ప ఫౌండేషన్ చలివేంద్రం

సుల్తానాబాద్,మార్చి 31:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పట్టణంలో యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సామాజికవేత్త,బీజేపీ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సుల్తానాబాద్ లో ప్రతి సోమవారం జరిగే సంతకు పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు,దళారులు,అలాగే ఇతర రాష్ట్రాల నుంచి పారిశ్రామికులు వస్తారని తెలిపారు. వారి దాహార్తిని తీర్చడానికి యువ సంకల్ప ఫౌండేషన్ ద్వారా చల్లటి మంచినీటిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ చలివేంద్రాన్ని ప్రతి సోమవారం యువ సంకల్ప ఫౌండేషన్ నిర్వహిస్తుందని ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ తెలిపారు.ప్రవీణ్ కుమార్ తమ ఫౌండేషన్ కి వెన్నుదన్నుగా ఉంటూ, తమకు మార్గనిర్దేశం చేస్తున్నారని రాజ్ కుమార్ అన్నారు.ఈ ఎండాకాలం ముగిసే వరకు చలివేంద్రం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి తుమ్మ వెంకటేశం,ఉపాధ్యక్షులు బొడ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్,ముఖ్య సలహాదారులు ఎలాగందుల మల్లేశం,బీజేపీ నాయకులు కందునూరి కుమార్,ఫౌండేషన్ సభ్యులు శెట్టి శ్రీనివాస్,రజక సంఘం నాయకులు నిట్టూరి మైసయ్య,తరిగొండ సతీష్,పూసాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలి

## - ముంబై క్రైస్తవ, అంబేడ్కరైట్ల డిమాండ్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 31:

ఇటీవల ఆంధ్రప్రదేశ్ పాడేరు పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముంబైలోని క్రైస్తవ పెద్దలు, అంబేడ్కరైట్ సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం ముంబైలోని అంబేడ్కర్ సమాధిఐన చైత్యభూమి వద్ద సంఘ సభ్యులతో కల్సి నిరసన వ్యక్తం చేశారు. సీనియర్ అంబేడ్కరైట్ నేత వడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్



మృతి పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అటుఆంధ్రా ఇటు కేంద్రంలో దేశవ్యాప్తంగా ఏదో ఒకచోట మైనార్టీలపై ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. వివిధ మైనార్టీల మతాలపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు అనుకున్న స్థాయిలో స్పందించడం లేదని ప్రశ్నించారు. అయితే ఇప్పటికైనా ముంబై తెలుగు చర్చి పాస్టర్లు మౌనం పాటించకుండా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలని, బైబిల్ లో ప్రశ్నించాలనే గొప్ప సందేశాన్ని మర్చొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. నిందితులకు శిక్ష పడేలా రాజ్యాంగబద్ధ పోరాటాలు చేయాలని అంబేడ్కరేట్ల మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని సూర్యనారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యువజన సంఘం (అంధేరి) నూతనంగా ఎన్నికైన కొత్త కమిటీ అధ్యక్షులు కొలాటి ప్రకాష్, ఉపాధ్యక్షులు కొల్లబత్తుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కలిగిితి తేజస్, కోశాధికారి మండ ప్రసాద్, పి.న్యూటన్ బాబు, క్రైస్తవ సంఘ పెద్దలు జాషువా బర్నబాస్, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

# వెల్జాల్ లో ఘనంగా రంజాన్ ప్రార్థనలు

## ఈద్గాకు తరలివచ్చిన ముస్లిం సోదరులు

తలకొండపల్లి మార్చి 31( ప్రజా కలం)

తలకొండపల్లి మండలం వెల్జాల లో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు తరలివచ్చారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్



కమిటీ అధ్యక్షులు ఎం.ఏ.సయిద్, మస్జీద్ ఇమామ్ ఇంతియాజ్ మౌలానా, కరీం షా ఖాద్రి,మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు ముజి బుర్ రహ్మాన్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, గ్రామ పెద్దలు ఎండి సమద్, బాబర్, రజాఖ ఆలీ, ఎం.డి ఖయ్యూం, సదక్ ఆలీ, నయుం, యూసుఫ్, హయ్యూం, ఆరిఫ్, గులాం హుస్సేన్, రషీద్, ఖయ్యూం, అహ్మద్, రఫిక్, ఇమ్రాన్, ఆలిం బాబా, జాఫర్, మోహిన్, సలీం, ఖలీమ్,రహీం, సందాని, గౌస్, మైను, రిజ్వాన్, జాఫర్ అలీ, జావిద్,తాలిబ్,సమీ,బారి, ముజీబ్ , ఆఫ్తాబ్, సోహెల్, గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన అభినవ యూత్ అసోసియేషన్

**భూదాన్ పోచంపల్లి మార్చి 31, (ప్రజా కలం ప్రతినిధి)**

పురపాలక కేంద్రంలోని అభినవ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో లో ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన జెట్ల రాము కుటుంబానికి యూత్ తరుపున 50 కిలోల బియ్యం మరియు నిత్యఅవసరాల సరుకులు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో యూత్ అధ్యక్షులు జోగు రవీందర్, కార్యదర్శి వేముల నరేష్, కోశాధికారి వల్లాల బాలరాజు, సహాయ కోశాధికారి కొయ్యడ లింగస్వామి, క్రీడాల కార్యదర్శి గుజ్జ పద్మరుషి , సభ్యులు గంజి నర్సింహా, జోగు లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో సామాజిక న్యాయం కోసం

## నూతన వేదిక ఆవిర్భావం సభకు బయలుదేరిన మండల నాయకులు

నిజామాబాద్, మార్చ్ 31: (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ లో సామాజిక న్యాయం కోసం బిసి,ఎస్సీ,ఎస్టీ ల రాజ్యాధికార సాధన జేఏసీ నూతన వేదిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం రోజు జరగబోయే ఆవిర్భావ దినోత్సవ సమావేశానికి ధర్మ సమాజ్ పార్టీ వెూర్తాడ్ మండల నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండల (డి ఎస్ పి ) అధ్యక్షులు ఉమేష్ మహారాజ్ మాట్లాడుతూ తరతరాల నుండి తెలంగాణ పీడిత ప్రజలు పడుతున్న దుఃఖం ఒక సముద్రం లాంటిదని భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 90 శాతం బీసీ,ఎస్సీ,ఎస్టీ జనాభా కలిగి ఉన్న తెలంగాణ రాష్ట్రం అలాంటి ప్రజలు అత్యధికంగా దోపిడికి గురైంది ఈ తెలంగాణలోనే ఈ దేశంలోనే



ఎక్కడా లేనంత అగ్రకుల రెడ్డి రావు, పటేల్ పట్వారి భూస్వామ్య వ్యవస్థ ఇక్కడే ఉన్నది ఈ అగ్రకులల జనాభా మొత్తం కలిపితే పట్టుమని పది శాతం లేదు కానీ 90 శాతం మంది బీసీ ఎస్టీలను బానిసలుగా మార్చుకున్నారని ఇది యుగయుగాలుగా కొనసాగుతూ వస్తుంది అని నాటి అగ్రవర్ణాల నుండి మొన్నటి నిజాం పాలన వరకు మరింత జటిలంగా మారి 1947 నుండి ఈ దోపిడికి వ్యతిరేకంగా అన్ని ఉద్యమాలకు అగ్రకులాల వారే తిరిగి మళ్లీ నాయకత్వం వహించారు అది బిసి ఎస్సీ ఎస్టి లను బలిపీఠం ఎక్కించి బలి తీసుకున్నారు ఇన్ని డాడీ దిక్కులేని ఉద్యమలు జరిగిన చివరికి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల బానిస సంకెళ్ళను తెంపింది మాత్రం భారత రాజ్యాంగ విప్లవ గ్రంథం మాత్రమేనని రాజ్యం నిర్మించడానికి ఆ రాజ్యాంగం ద్వారా బాగుపడ్డ వారు పీడిత జాతుల విముక్తి కోసం నాయకత్వం వహించాలని తెలిపారు. రాజ్యాంగ ఆయుధాలను ఒక్కొక్కటి వెలికి తీసి పట్టుకొని యుద్ధం చేస్తే నే తెలంగాణలో బానిసల భూకంపం వస్తుంది రాజ్య సింహాసనం చేపట్టడానికి 90% ప్రజలను పూలే అంబేడ్కర్ కాన్షిరావ్ దారిలో నడిపించాలి అందుకోసం రాజ్యాధికార యుద్ధం ప్రారంభించాలి తెలంగాణలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల కుల సంఘాల ప్రజాసంఘాలలో పూలే అంబేడ్కర్ వేదికలో పనిచేసే వారందరిని ఒక భావజాలం కింద కలిపి రాజ్యాధికార జెఏసి ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశానికి బయలుదేరిన వారు, ఉమేష్ మహారాజ్, ఇందూర్ రాజు, పాలేపు రాము, శంకర్,డి రాజేశ్వర్, సందీప్,నర్సయ్య, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయ పద్ధతిని అవలంబించాలి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 31: జిల్లా కేంద్రంలో కలక్టరేట్ ప్రాంగణం లో భారత ప్రభుత్వం యొక్క సేంద్రియ మరియు సహజ వ్యవసాయ ప్రాంతీయ కేంద్రం నాగపూర్ వారు ఉద్యాన శాఖ, తెలంగాణ ప్రభుత్వం వారి సమన్వయంతో ఒక రోజు సేంద్రీయ మరియు సహజ వ్యవసాయం పైన రైతులకు శిక్షణ మరియు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిధిగా ఉద్యావ శాఖ మాజి సంచాలకులు వెంకటావిు రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ కేంద్రం శాస్త్రవేత్త ప్రవీణ్, సేంద్రియ మరియు సహజ వ్యవసాయం వల్ల కలిగే లాభాలు ఆ పద్ధతిలో సాగు చేసే రైతుల కోసం భారత ప్రభుత్వ పథకాల గురించి వివరించారు అలగే సేంద్రియ పద్ధతి లో సాగు చేసే పంట నమోదు మరియు ధ్రువికరణ విధానం గురించి వివరించి దానికి కావాల్సిన వివిధ పత్రాల గురించి చెప్పారు.




తరువాత ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు చక్రపాణి మాట్లుడుతూ పార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గన్మెజేషన్, ఫార్మర్స్ ప్రొడ్యుసర్ కంపనీ గురించి వాటి విశిష్టత మరియు దాని సాధక బాధకలు గురించి వివరించారు. అలాగే త్వరలో జిల్లా లోని ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ నియోజకవర్గ రైతులతో 'నిజామాబాద్ జిల్లా ఫార్మర్ ప్రొడ్యూసర్ అర్గన్మెజేషన్' ఏర్పాటు చేసి రైతులకి మార్కెట్ డ్కెరెక్ట్ లింకేజి విధానంలో పంట అమ్మేలాగా ఎఫ్పివో ద్వారా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎఫ్పివో డ్కెరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లడుతూ నాగపూర్ నుండి జిల్లా కేంద్రం వరకు వచ్చి ఇక్కడి రైతులకు సేంద్రీయ వ్యవసాయం పైన శిక్షణ ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు చెప్పారు అలాగే వారితో సమన్వయం చేసుకున్న ఉద్యాన శాఖ మరియు శాఖ సీనియర్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా భవిష్యత్తు లో కూడా జిల్లా రైతులకు ఇంకా ఎన్నో శిక్షణ మరియు క్షేత్ర కార్యక్రమలు నిర్వహించి వారి అభివృద్ధికి తొడ్పడాలని ఉద్యాన శాఖ మరియు ఇతర అధికారులని కోరారు. చివరగా ముఖ్య అతిధి వెంకట్రామి రెడ్డి మాట్లడుతూ ఇంత మంచ శిక్షణ కార్యక్రమంకు నిజమాబాద్ జిల్లా వేదిక కావడం చాలా సంతోష కారమని అన్నారు అది విధంగా శిక్షణ తీసుకున్న రైతులు తప్పకుండా మెల్లిమెల్లిగా అయినా సేంద్రియ మరియు సహజ వ్యవసాయ పద్ధతిని అవలంభించుకోవాలని ఆకాంక్షించారు. అలాగే త్వరలో ఏర్పాటు అయ్యే నిజామాబాద్ జిల్లా ఫార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గన్మెజేషన్ లో రైతులు వారంత వారిగా అసక్తి చూపించి సభ్యత్వం తీసుకొని అంచెలచెలుగా ఆ ఎఫ్పివో ని అభివృద్ధి చేసి నిజామాబాద్ జిల్లా రైతులను ఆరోగ్యంగా మరిదు అర్థికంగా అభివృద్ధి పరచాలని తెలిపారు. కార్యకమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీనివాస్ ఉద్యాన శాఖ అధికారులు సాయిబాబా, నర్సయ్య, రోహిత్, వినాయక్ జిల్లా లోని వివిధ ఎఫ్పివో డ్కెరక్టర్లు, జిల్లా రైతులు పాల్గొన్నారు.

# రవాణా శాఖలో భారీగా అవకతవకలు పట్టించుకోని ఉన్నతాధికారులు




**హైదరాబాద్, మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్రంలోని రవాణా శాఖ లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయి కంప్యూటర్ ఆపరేటర్లకు బదిలీలు ఉన్నత అధికారుల అనుసంధానంలో డబ్బులు తీసుకొని బదిలీలు చేశారని ఆరోపణలు ఉన్నాయి అధికారులు చెప్పింది ఉన్నవారికి ఉన్నత స్థానంలో ఉంచి లేనివారికి బదిలీలు చేశారు అధికారులు చెప్పిందే వేదం డ్రైవింగ్ లైసెన్స్ వాహన ధ్రువపత్రాల గురించి ఆర్టిఏ కార్యాలయానికి వెళ్తే హెూంగార్డు పోలీస్ కానిస్టేబుల్ లతో దూరం గా ఉండాలని బెదిరింపులతో నిలబెడుతున్నారు ధ్రువపత్రాలపై ఏజెంట్లకోడులేనిది ముందుకు సాగని డ్రైవింగ్ లైసెన్ వాహన ధ్రువ పత్రాలు గతంలో బదిలీల పేరుతో కంప్యూటర్ ఆపరేటర్ల వద్ద వసూలు చేసిన వైనం వివిధ జిల్లాలో ఒకటోసారి 17 మంది రెండవసారి 25 మంది కంప్యూటర్ ఆపరేటర్లను విధుల్లో నుండి తీసివేసిన వైనం తెలంగాణ రాష్ట్రంలో సుమారు వందకు పైగా కంప్యూటర్ ఆపరేటర్లకు బదిలీ చేసిన వైనం గతంలో మండలాల్లోకి వచ్చి రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేసేది సుమారు ఆరు సంవత్సరాల నుండి వాహనాల తనిఖీల పేరున పట్టణాలకే పరిమితమైన రవాణా శాఖ అధికారులు వివరణ కోరేందుకు ఫోన్లో స్పందించగా మొబైల్ ఫోన్ లిఫ్ట్ చేయని అధికారులు రాష్ట్రస్థాయి అధికారులు స్పందించి అవినీతిపరులను గుర్తించి చట్టరిత చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

# పాప్ సంస్కృతి, సృజనాత్మకతను ప్రోత్సహించే భారత్ అతిపెద్ద కాస్ప్లే ఛాంపియన్షిప్ కు ఆతిథ్యమివ్వనున్న వేవ్స్-2025

WAVES
World Audio Visual &
Entertainment Summit
Connecting Creators,
Connecting Countries

**హైదరాబాద్, మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి):**

క్రియేటర్స్ స్ట్రీట్, తెలంగాణ ప్రభుత్వ ఎపికో కాన్ భాగస్వామ్యంతో, ఐసీఏ ఇండియన్ కామిక్స్ అసోసియేషన్, ఫోర్బిడెన్ మీడియా అండ్ ఎంటర్టైన్ మెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఇఎఐ), తెలంగాణ వీఎఫ్ఎక్స్ అనిమేషన్ అండ్ గేమింగ్ అసోసియేషన్ (టీవీఏజీఏ), భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవ్స్ కోస్ప్లే ఛాంపియన్షిప్ను సగర్వంగా ప్రకటించాయి. ఇది భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కోస్ప్లే పోటీగా నిలవనుంది. 2025 మే 1 నుంచి 4 వరకు ముంబయిలో జరుగనున్న వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమిట్ (వేవ్స్)-2025 లో ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ను నిర్వహించనున్నారు. దేశంలోని అత్యంత ప్రతిభావంతుల యిన కోస్ప్లేయర్లను ఈ కార్యక్రమం ఒక్కచోట చేర్చి, పాప్ సంస్కృతి ప్రపంచంలో వారి కళాత్మకత, అంకితభావం, నైపుణ్యాన్ని ఘనంగా ఆవిష్కరించనుంది.

వేవ్స్ కోస్ప్లే ఛాంపియన్షిప్ గురించి

వేవ్స్ కోస్ప్లే ఛాంపియన్ షిప్ దేశంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న కోస్ప్లే సముదాయాన్ని ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ స్థాయి వేదికను అందిస్తూ, పాల్గొనేవారికి తమ నైపుణ్యాన్ని, సృజనాత్మకతను, పాప్ సంస్కృతి పట్ల ఉన్న అభిరుచిని ప్రదర్శించడానికి ఇది గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ ఛాంపియన్షిప్, దేశంలో విస్తరిస్తున్న వినోద, ఏవీజీసీ - ఎక్స్ఆర్ (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్టెండెడ్ రియాలిటీ) రంగాలకు అనుగుణంగా ఉంటుంది. ఇది కాస్ట్యూమ్ డిజైన్, ప్రదర్శన, పాత్ర అభినయంలో స్వీయ వ్యక్తీకరణ, కొత్తదనాన్ని ప్రోత్సహిస్తుంది.

# ఘనంగా రంజాన్ వేడుకలు

తుర్కపల్లి, మార్చి 31,(ప్రజాకలం ప్రతినిధి)

తుర్కపల్లి మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శు



భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, బురాన్, జహంగీర్ ,యూసుఫ్, యాకూబ్, ఖదీర్ ,ఖలీల్, నజీర్ ,సలీం, చాంద్ పాషా , ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా ఉమ్మడి శామీర్ పేట మండలంలో రంజాన్ వేడుకలు

శామీర్ పేట / మార్చి 31 ( ప్రజా కలం ప్రతినిధి ) :

ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలో ఎంతో భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకున్నారు. గత నెల రోజులుగా ఉపవాస దీక్ష చేపట్టి సోమవారం ఆ దీక్ష విరమించి ఎంతో భక్తిశ్రద్ధలతో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి మస్జిద్ లో ప్రార్ధనలు నిర్వహించి అనంతరం ఈద్గా వద్దకు తరలివెళ్లి సామూహికంగా రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలోని తుంకుంట మున్సిపల్, శామీర్ పేట మండలం, మూడు చింతలపల్లి మండలంలోని ఈద్గాల వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఆయా గ్రామాలలోని వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తల్లి వెళ్లి ముస్లిం సోదరులతో ఒకరినొకరు అలింగణం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్గాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండల కేంద్రం శామీర్ పేట లో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దిన్ ఏర్పాటుచేసిన విందులో



మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, ఆర్టిఏ సభ్యుడు జైపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ గౌడ్, మాజీ ప్రజా ప్రజనిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని రంజాన్ విందును స్వీకరించారు.



## హైకోర్టు అడ్వకేట్ ట్రెజరర్ ను సన్మానించిన గ్రామస్తులు


తుర్కపల్లి, మార్చి 31,(ప్రజాకలం ప్రతినిధి)

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెద్దాకుల పాపయ్య హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ట్రెజరర్ గా ఎన్నికైన సందర్భంగా సోమవారం గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,జర్నలిస్ట్ పుట్ట ఆంజనేయులు, ఆకుల మహేష్, తిప్పారం నాగేష్, కూరెళ్ల నరేష్ ,బోయిని కుమార్ ,నాగపూర్ యాదగిరి ,పాల్గొన్నారు

## రంజాన్ ఉపవాసము దేశశాంతి కోసంమే

### కార్పోరేటర్ మొత్తం నరసింహ యాదవ్

కంటోన్మెంట్ మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి):
ప్రపంచ శాంతి కోసం ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటారని బోయినపల్లి కార్పొరేటర్ మొత్తం నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. స్థానిక మాజీదే ఉసేని ఈద్గాలో



ఏర్పాటు చేసిన రంజాన్ ప్రార్థనల్లో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి తెలియజేశారు. బోయినపల్లి డివిజన్లో అన్ని పండుగలను కలిసి ఆనందంగా జరుపుకుంటామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. నెలరోజుల పాటు ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులు తమ ఆధ్యాత్మికతను చాటుకుని శాంతిని సమాధానము ప్రకటించారని స్పష్టం చేశారు.

రంజాన్ మాసంలో ఉపవాసం చేయడంతో నూతన ఉత్తేజం కలుగుతోందని మాజీద్ నిర్వాహకులు స్పష్టం చేశారు. రంజాన్ మాసంలో ఏ విధంగా ఉపవాసం చేయాలి అన్న అంశాలపై వందలాదిమంది యువతకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారి అపోహలను తీర్చినట్లు పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం నిష్టగా ఉపవాసం నిర్వహిస్తూ దేవుడి అనుగ్రహానికి పాత్రులమవుతామని తెలిపారు ఈ కారణంగా ప్రతి ఒక్కరిలో కొత్త ఉత్సాహం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హుస్సేని ఈద్గా ప్రెసిడెంట్ మీరు మదర్ హుస్సేన్ మసూద్ పటేల్ రషద్ భాయ్ తోసిఫ్ బాయ్ ఖలీల్ ఇలియాబే ఇలియాజ్ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ప్రజా కలం ప్రతినిధి మార్చి31

సత్యనారాయణ ఆలయంలో సమీపంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల దాహం తీర్చేందుకు చలివేంద్రం




ఏర్పాటు చేయడం ఆనందదాయకమని స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి మందిరం దగ్గర చలివేంద్రన్నీ నిర్వహించిన చిన్నీ మధుకర్, నిర్వాహకులకు కాలనీవాసులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో రమేష్ చౌహాన్ రామచందర్,విజయ్ జీవిత బీమా జెడ్ ఎం క్లబ్ నెంబర్,ఆల్కరి దుర్గయ్య, శరణయ్య స్వామీ, ప్రశాంత్,నర్వ కృష్ణ,నర్వ రవి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు




## వేసవిలో దాహం తీర్చేలా చలివేంద్రం

కంటోన్మెంట్ మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి):
సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో న్యూ బోయిన్పల్లి బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం ను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్.బోయిన్పల్లి సిఐ లక్ష్మీనారాయణ రెడ్డి తో కలిసి ఈ రోజు ప్రారంభించారు. ప్రతి ఏడాది వేసవిలో బోయినపల్లి నుండి యితర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులు బాటసారులకు. వాహన దారుల దాహార్తిని తీర్చేందుకు సత్యసాయి సేవ సమితి తాగునీటిని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి. కృష్ణమోహన్. జి.వి.ఎస్ ప్రకాష్. గడ్డం నార్సింగ్ యాదవ్. బ్రిగేడియర్ మోహన్ రావు. అర్జున్ రావు. నరేంద్ర. రామారావు.అరుణ్ యాదవ్. వరప్రసాద్.మధు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల సంతాపంగా క్యాండిల్ ర్యాలీకి పిలుపు

కంటోన్మెంట్
మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి):
పాస్టర్ ప్రవీణ్ పగడాలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహణ సంతాపం తెలిపేందుకు కంటోన్మెంట్ క్రైస్తవ ఫెలోషిప్ నిర్ణయం చేసింది. ఏప్రిల్ 5వ తేదీని సాయంత్రం తిరుమలగిరి లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించాలని స్థానిక పోలీసు ఆఫీసర్ ను కలిసి మెమోరాండం ను అందజేస్తామని స్థానిక పాస్టర్స్ వెల్లడించారు. ప్రవీణ్ పగడాల హత్య తరువాత కూడా అనేక మంది రకాలుగా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.



కేసు విచారణలో ఉందని అందులో భాగంగా ప్రతి ఒక్కరు కాస్త ఓపిక పట్టాలని విజ్ఞప్తి చేశారు. క్రైస్తవులు అంటేనే శాంతి అని,క్రీస్తు చూపిన మార్గంలో తాము ముందుకు సాగుతామన్నారు. ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని స్పష్టం చేశారు.కులమతాలకు అతీతంగా అందరు మనుష్యులే అని మానవత్వంతో ముందుకు సాగాలని కోరారు.

ఈ కార్యక్రమం లో కంటోన్మెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ జూలియస్ సంతు,జనరల్ సెక్రటరీ మనోహర్, పాస్టర్ మత్యూష్, పాస్టర్ రత్నం,పాస్టర్ చార్లెస్, పాస్టర్ శేఖర్,వరుణ్ రీఛర్డ్, మహేష్,రాకేష్, జీవతర్నం, సాల్మోన్,బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ సభ్యుడు ఎన్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారంలో ఘనంగా 'ముత్యాల పోచమ్మ అమ్మవారికి బోనాలు'

### - నేడు కుస్తీ పోటీల నిర్వహణ

ఎల్లారెడ్డి మార్చ్ 31 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం ముత్యాల పోచమ్మ అమ్మవారికి గ్రామస్తులు ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలు ధరించిన మహిళలు నెత్తిన పెట్టుకొని బాజా బజంత్రీల చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వరకు తరలి వెళ్లారు. అనంతరం ఆలయం చుట్టూ భవనాలను ఎత్తుకొని ఐదు మార్లు ప్రదక్షిణ నిర్వహించారు. తర్వాత ఆలయంలో కొలువుదీరిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ పాడిపంటలు బాగుండాలని, గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ పిల్లాపాపల సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ బోనాల ఉత్సవంలో బోనాలు ఎత్తుకొని శివసత్తులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ఈ ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారి ఆలయం చుట్టూ రథోత్సవం నిర్వహించినట్లు వారు తెలిపారు. తాజాగా సోమవారం బోనాలు తీయగా, మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహిస్తామని వారు తెలిపారు. కుస్తీ పోటీలకు మల్ల యోధులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.



## ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూమ్ వద్ద కంచ లేకుండా ప్రమాద కరంగా ఉన్నట్రాన్స్ఫార్మర్

### - కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు



ఎల్లారెడ్డి మార్చ్ 31 ప్రజా కలం ప్రతినిధి : ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చే మార్చురీ గది పక్కనే ఓ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎలాంటి కంచలేకుండా ప్రమాదకరంగా ఉంది. ముఖ్యంగా పోస్టు మార్టం నిమిత్తం మృతుల కుటుంబ సభ్యులు మార్చురీ గది వద్ద నిలబడడం సహజం. ఇలాంటి సమయంలో పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ వైపు ఎవరైనా వెళ్లి దురదృష్ట వశాత్తు విద్యుత్ షాక్కు గురైతే ఇక అంతే సంగతి. కనుక వెంటనే విద్యుత్ శాఖ అధికారులు, ఆసుపత్రి వైద్యులు చొరవ తీసుకొని సదరు ట్రాన్స్ఫార్మర్ కు కంచె ఏర్పాటు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ విషయమై ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్ ను వివరణ కోరగా నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తికాగానే మార్చూరి రూమ్ తో పాటు ట్రాన్స్ఫార్మర్ను మారుస్తామని తెలిపారు. అప్పటివరకు తాత్కాలికంగా విద్యుత్ అధికారులను సంప్రదించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచ ఏర్పాటు చేయిస్తామని ఆయన అన్నారు.

## మాజీ హెూం మంత్రికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కేటీ ఆర్,వి ఎస్ అర్ లు



హైదరాబాద్,మార్చ్31,(ప్రజా కలం ప్రతినిధి)

మాజీ హెూమంత్రికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ సభ్యులు కార్మిక నాయకులు వీ శ్రీనివాస్ రెడ్డిలు రంజాన్ పండుగ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి అజామ్ అలీ,వెంకటేశ్వర్ రావు,రోహిత్ కుమార్, సంతోష్ గుప్తా,నాయిని దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

### - మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

### - ఈద్గా వద్దకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

ఎల్లారెడ్డి మార్చి 31 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా సోమవారం ముస్లిం మైనారిటీలు తమ కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా వారు నూతన వస్త్రాలు ధరించి తమ పిల్లలు, యువకులతో కలిసి మసీదులకు, ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం తమ పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేసి నివాళులర్పించారు. తర్వాత ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పరస్పరం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంతకు ముందు వారు తమ తమ ఇళ్లలో కుటుంబ సభ్యులతో కలిసి సామూహిక భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మసీదులు, ఈద్గాల వద్ద పండగ వాతావరణం కనిపించింది. అలాగే పలువురు రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎల్లారెడ్డి పట్టణంలోని ఈద్గా, మసీదుల వద్దకు వెళ్లి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు ముస్లిం మైనారిటీలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు ముస్లిం నాయకుల ఆహ్వానం మేరకు వారి ఇళ్లకు వెళ్లి ఆతిథ్యాన్ని ఎమ్మెల్యే స్వీకరించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో... భిక్కనూరులో ఘనంగా తెనుగు ఉగాది వేడుకలు

ఎల్లారెడ్డి మార్చ్ 31 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామంలో ఆదివారం స్థానిక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వవసు నామ నూతన సంవత్సర తెనుగు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు తమ కులదైవమైన పెద్దమ్మ తల్లి చిత్రపటం ఉంచి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జై ముదిరాజ్.. జై జై ముదిరాజ్... ముదిరాజ్ ల ఐక్యత వర్ధిల్లాలి.... అంటూ నినాదాలు చేస్తూ ముదిరాజ్ జెండాను ఎగరవేశారు. తర్వాత కులస్తులందరూ కలిసి సామూహికంగా ఉగాది పచ్చడి సేవించారు. ఈ సందర్భంగా పలువురు ముదిరాజ్ కులస్తులు మాట్లాడుతూ ఇప్పటినుండి రానున్న ఉగాది సంవత్సరం వరకు గ్రామస్తులకు అంతా మంచే జరగాలని తమ కులదైవమైన పెద్దమ్మ తల్లిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## రావిర్యాల గ్రామంలో ఘనంగా ఉగాది వేడుకలు

### సమతా సేవా సొసైటీ ఫౌండర్ చైర్మన్ గోనెమెని మంజు కుమార్

మహేశ్వరం, మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి):

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాలలో ఘనంగా శ్రీ విశ్వావాసు నామ సంవత్సరం ఉగాది వేడుకలు సమతా సేవ సొసైటీ ఫౌండర్ చైర్మన్ గోనెమోనిమంజు కుమార్ ఆధ్వర్యంలో రావిరాల గ్రామ పెద్దలు కలిసి కాషాయ జెండా ఎగరవేసి పండుగను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా మంజు కుమార్ మాట్లాడుతూ మన పండగ మన సాంప్రదాయం కట్టు బొట్టు మన హిందూ ధర్మం సనాత నా హిందూ ధర్మం అంతరించిపోతున్న ఈ సమయంలో ప్రతి ఒక్కరికి గుర్తుండేలా మన ఉగాది పండగ నిర్వహించుకోవాలి డిసెంబర్ 31 న్యూ ఇయర్ జరుపుకుంటున్నారు అది తప్పు మనకు కొత్త సంవత్సరం కాదు మన పండగ కొత్త సంవత్సరం ఉగాది పండుగ కొత్త సంవత్సరం ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పుంటి కూర బుచ్చిరెడ్డి,లింగం నరసింహ, ఎన్నం చంద్రారెడ్డి,తోడేటి యాదిరెడ్డి, కుమ్మరి నరసింహ, తూళ్ల ప్రవీణ్ గౌడ్,పార్లకుల వెంకటేష్ వెంకటరమణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## లేమూర్ గ్రామంలో హైమాస్ట్ లైట్ల ను ప్రారంభించిన మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణాప్రతాప్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యుడు ముల హన్మంత్ రెడ్డి మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్




కందుకూరు, మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి):

లేమూర్ గ్రామం లో జిల్లా పరిషత్ హై స్కూల్ లో కెఎల్ఆర్ సహకారం తో నాలుగు లక్షల రూపాయలతో నిర్మంచిన రెండు హైమస్ట్ లైట్ల ను మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణాప్రతాప్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యుడు ములహన్మంత్ రెడ్డి మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్ గ్రామ స్థాయి లీడర్ల తో కలిపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచెన్న గారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.విద్యార్థులు రాత్రి వేల అట పాటల తో పాటు చదువు కోవడానికి హైమస్ట్ లైట్లు ఎంతో ఉపయోగ పడతాయని అసంఘిక కార్యకలాపాలు జరకకుండా ఉంటాయని ఈ సందర్భంగా గుర్తు చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముల ఇంద్ర రెడ్డి, గంగరి దర్శన్, రహీమ్, అఖిల్ అహ్మద్, కాషాంశెట్టి బలవంత్, గోల్కొండ సుధాకర్,గూడూరు మధుకర్ రెడ్డి,ఎడ్ల. రవీందర్, పోరెడ్డి వెంకట్ రెడ్డి,పులి వెంకటేష్ బండ నవీన్, పోలోజు ప్రవీణ్, జాపల సాయికృష్ణ,ముచర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు నగేష్ ముదిరాజ్

హైదరాబాద్,మార్చ్31,(ప్రజా కలం ప్రతినిధి)

రంజాన్ పర్వదిన సందర్భంగా భోలకపూర్,ముషీరాబాద్ లో ముస్లిం సోదరుడు సమద్ కు రంజాన్ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నగేష్ ముదిరాజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పర్వదినం మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి మనలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర,సోదరీమణు లందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు.అల్లా అనుగ్రహం మన అందరిపైన ఎల్లవేళలా ఉండాలని జీవితాలలో సుఖశాంతులు ఆనందం ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



# ఆత్మహత్యల ఆలోచనలు వద్దు!

### నిశ్శబ్దంగా మృత్యువుతో పోరాడుతున్న యువత

### మద్యం, మాదక ద్రవ్యాలు, ఆర్థిక భారాలు, బెట్టింగ్, కుటుంబ విభేదాల వల్ల పెరుగుతున్న ఆత్మహత్యలు

ప్రతి ఉదయం మనం వార్తాపత్రికలు తెరిచినప్పుడల్లా ఎక్కడో ఓ యువకుడు, యువతి ఆత్మహత్య చేసుకున్న వార్త కంటపడుతుంది. కొన్ని క్షణాలపాటు ఆ వార్త మనల్ని కదిలించినా, కొద్ది సేపటికి మర్చిపోతాం. యువత కలల ప్రపంచాన్ని ఊహించుకుంటూ ఎదుగుతున్నారు. కానీ వారి లోపల నడుస్తున్న మానసిక పోరాటాన్ని ఎవ్వరూ గమనించటం లేదు. కుటుంబ సభ్యులతో నవ్వుతూ మాట్లాడినా, స్నేహితులతో సరదాగా గడిపినా, లోపల మాత్రం తీవ్ర ఒత్తిడిని అనుభవిస్తూ ఒక్కసారిగా తుది నిర్ణయాలు తీసుకుంటున్నారు. నిత్యం ఒత్తిడితో ఉండే యువత మనస్తత్వాన్ని మనం అర్థం చేసుకోకపోతే, వారి భవిష్యత్తును కాపాడలేం. మనం రోజూ వార్తల్లో చదివే ఆత్మహత్య ఘటనలు కేవలం ఒక న్యూస్ కాదు.. అవి ఒక తల్లిదండ్రిని మరియు పిల్లల కోరికలు, అచీవ్‌మెంట్స్ అన్నింటిన ఒక్కసారిగా నాశనమయ్యేలా చేసే విషాద సంఘటనలు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్.సి.అర్.బి) అధ్యయనాల ప్రకారం భారత్‌లో ప్రతి గంటకు 35 మంది యువతీయువకులు ఆత్మహత్య చేసుకుంటున్నారు, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నివేదికల ప్రకారం, 18–29 సంవత్సరాల వయస్సు గల యువతలో మరణానికి ప్రధాన కారణాల్లో ఆత్మహత్య రెండవ స్థానంలో ఉంది. అయితే, యువతను ఈ దారిలోకి నెడుతున్న అంశాలను మనం విశ్లేషించాలి.


భారతదేశ యువతను మానసికంగా కుంగదీస్తున్న ప్రధాన సమస్య ఆర్థిక ఒత్తిడి. చదువుకోవడానికి తీసుకున్న విద్యా రుణాలు, నిరుద్యోగ భయం, కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాల్సిన బాధ్యత – ఇవన్నీ యువతను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ప్రత్యేకించి ఇంజినీరింగ్, మెడికల్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన కోర్సుల ట్యూషన్ ఫీజులు సామాన్య కుటుంబాలకు మించిన భారం అవుతున్నాయి. ఉదాహరణకు, ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఏం.బి.బి.ఎస్ కోర్సు ఫీజు 50 లక్షల నుంచి 1.25 కోట్లు వరకు ఉంటోంది. మధ్య తరగతి కుటుంబాలకి ఇంత భారీ భారం మోస్తూ చదవడం ఓ ఛాలెంజ్‌గా మారుతుంది. ఎన్.సి.అర్.బి గణాంకాల ప్రకారం, గత ఏడాది ఆత్మహత్యలు చేసుకున్న యువతలో 30శాతం మంది ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రాణాలు కోల్పోయారు. అమెరికాలో 45 మిలియన్ మంది విద్యార్థులు విద్యా రుణాల బారిన పడగా, భారత్‌లోనూ అదే పరిస్థితి. యువతపై కుటుంబ సభ్యులు అంచనాలను పెంచడం, వారిపై అధిక ఒత్తిడిని పెంచడం కూడా వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును కేవలం మార్కుల, జీతాల పరంగా మాత్రమే అంచనా వేస్తే, వారి భావోద్వేగాలను అర్థం చేసుకోలేకపోతే, పిల్లలు ఒంటరితనంలో



మునిగిపోవటంతో పాటు, విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐ.బి.ఏ) నివేదిక ప్రకారం, 2023 నాటికి భారతదేశంలో విద్యార్థులపై 1.5 లక్షల కోట్లు విద్యా రుణ భారం ఉంది. విద్యార్థులు చదువు పూర్తి చేసిన తరువాత తగినంత ఆదాయ వనరులు లేకపోవడం, ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉండటం, రుణాన్ని తిరిగి చెల్లించలేని స్థితిలో ఉండటం %-% ఇవన్నీ ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. మహారాష్ట్రలో ఇటీవలే ఓ విద్యార్థి తన మెడికల్ విద్య పూర్తి చేసినా ఉద్యోగం రాక, రుణ ఒత్తిడిని తట్టుకోలేక ప్రాణాలు తీసుకున్న ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆర్థిక ఒత్తిడి, నిరుద్యోగ భయాలతో యువత డబ్బు సంపాదించడానికి తక్షణ మార్గాలను వెతుకుతూ, ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల వలలో పడుతున్నారు. రమ్మీ, క్రికెట్ బెట్టింగ్, పోకర్ వంటి యాప్‌లు యువతను లాభాల ఆశతో మోసగిస్తున్నాయి. ఓడిపోయినప్పుడు అప్పులు పెరిగి, వారిని తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. గతేడాది మహారాష్ట్రలో ఓ యువకుడు 12 లక్షలు బెట్టింగ్‌లో కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న ఘటన అందరికీ గుణపాఠం కావాలి. చైనా ప్రభుత్వం గేమింగ్ వ్యసనాన్ని నియంత్రించేందుకు కఠినమైన నిబంధనలు అమలు చేస్తోంది. యువత రాత్రిపూట గేమ్స్ ఆడకుండా, మితంగా గడపాలని నిబంధనలు పెట్టింది. కానీ భారత్‌లో ఇప్పటికీ సమర్థమైన నియంత్రణ లేదు. బెట్టింగ్ యాప్‌లు యువతను క్షణిక సంపద ఆశతో మోసం చేస్తున్నా, తల్లిదండ్రులు, సమాజం వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవడం లేదు.

ఇక భారతదేశంలో మద్యం మరియు మాదక ద్రవ్యాల వినియోగం ప్రమాదకరంగా పెరుగుతోంది. అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) నిర్వహించిన అధ్యయనం ప్రకారం, యువతల 15-30 సంవత్సరాల వయస్సు గల యువతలో 60శాతం మందికి పైగా మద్యం లేదా ఇతర మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారు. సరదాగా మొదలైన ఈ అలవాటు కొంతకాలానికి తీవ్రమైన వ్యసనంగా మారి వారి జీవన ప్రమాణాలను పూర్తిగా దెబ్బతీస్తోంది. ఈ సమస్య కేవలం భారతదేశంలోనే కాదు. అమెరికాలో ప్రతి ఏటా దాదాపు వేలాది మంది మద్యం, మాదక ద్రవ్యాల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. దక్షిణ కొరియాలో అధిక మద్యం వినియోగంతో పాటు ఆత్మహత్యల రేటు కూడా పెరుగుతోంది. భారత్ లో ప్రతి ఏడాదీ దాదాపు 13 వేల మంది మద్యం ప్రభావం వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారు. తాత్కాలికంగా సమస్యల నుంచి తప్పించుకోవడానికి మద్యం, డ్రగ్స్ వైపు వెళ్తున్న వారు, చివరకు మానసికంగా, శారీరకంగా పూర్తిగా కుంగిపోతున్నారు. భారతదేశంలో మద్యం దుకాణాల సంఖ్య పెరుగుతుండటం, డ్రగ్ మాఫియా పట్టు బిగుస్తుండటం, వాటికి నిరోధక చర్యలు తక్కువగా ఉండటంతో యువత మద్యం, డ్రగ్స్ వైపు ఆకర్షితులవుతున్నారు. మహారాష్ట్రలో పూణే, ముంబై లాంటి ప్రధాన నగరాల్లో కోకైన్, హెరాయిన్ వంటి ప్రమాదకర డ్రగ్స్ అధికంగా వినియోగంలో ఉన్నాయని నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదికలు చెబుతున్నాయి. యువత ఈ వ్యసనాల నుంచి బయటపడే మార్గాన్ని కనుగొనక, మానసిక స్థిరత్వాన్ని కోల్పోయి ఆత్మహత్యల వైపు వెళ్తున్నారు. యువతలో వ్యసనాన్ని నయం చేసేందుకు అవసరమైన "డీ-అడిక్షన్ సెంటర్లు" దేశంలో తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం "నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ రిడక్షన్" కింద కొద్దిపాటి కేంద్రాలను నడుపుతున్నా, అవి చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి జిల్లాలో కనీసం ఒక ప్రభుత్వ డీ-అడిక్షన్ సెంటర్ ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ కేంద్రాల్లో చికిత్స ఖరీదైనదిగా మారిపోతుండటంతో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా చికిత్స అందించే విధంగా బడ్జెట్ కేటాయించాలి.

కుటుంబ సమస్యలు కూడా యువత మానసిక స్థితిని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. తల్లిదండ్రుల మధ్య తరచూ గొడవలు, విడాకులు, పిల్లలపై నిర్లక్ష్యం %-% ఇవన్నీ పిల్లల ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి. ఓ ఇంట్లో ప్రేమతో పెరిగిన పిల్లలు భవిష్యత్తును ధైర్యంగా ఎదుర్కోగలరు. కానీ తల్లిదండ్రుల విభేదాల మధ్య పెరిగిన పిల్లలు అస్థిరతను అనుభవిస్తూ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభిప్రాయాలను పట్టించుకోకపోతే, వారి మనోవేదనను అర్థం చేసుకోకపోతే, యువత ఒంటరితనంతో పోరాడుతూ చివరకు ఆత్మహత్య అనే తప్పుడు నిర్ణయానికి వెళుతున్నారు. ప్రస్తుతం భారత ప్రభుత్వం "ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ వెల్ఫేర్ సెంటర్స్" కింద కొన్ని కేంద్రాలు నడుపుతున్నా, అవి చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి జిల్లా కేంద్రంలో "ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్" ఏర్పాటు చేయాలి. పిల్లల భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా "పాజిటివ్ పేరెంటింగ్" అనే అవగాహన తరగతులు ఏర్పాటు చేయాలి. ఈ సమస్యను అరికట్టేందుకు సమాజం, కుటుంబాలు, ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి. స్కూళ్లు, కాలేజీల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు వారి అభిరుచులను బట్టి మార్గదర్శనం చేయాలి. మద్యం, మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠినమైన చట్టాలు అవసరం. బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల నియంత్రణకు చైనా, దక్షిణ కొరియా లాంటి దేశాలను ఆదర్శంగా తీసుకోవాలి. ఒక యువకుడు లేదా యువతి ప్రాణాన్ని కోల్పోయినప్పుడు, బాధ కుటుంబానికే కాదుబీ అది సమాజం, దేశం కూలిపోయే ఓ కీలకమైన ఆస్తి. "నీ సమస్య నాకు ముఖ్యం" అని యువతకు చెప్పగలిగితేనే, వారి ప్రాణాలను కాపాడగలం. పరణనికి ప్రణగా ప్రేమించ బిడ్డలను కోల్పోయిన కుటుంబాల్లో వెలసే నిశ్శబ్ద కేకలు మళ్ళీ వినిపించకుండా, అందరం యువత శ్రేయస్సు కోసం మంచి మార్గదర్శకాలతో ముందుకు రావాల్సిన సమయం ఇది.



వ్యాసకర్త
భాగన్నగారి రవీందర్ రెడ్డి
ఎం.ఏ జర్నలిజం.

## బండారం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు మజ్జిగ, వాటర్ బాటిల్స్ పంపిణీ

మల్కాజిగిరి, మార్చి 31(ప్రజా కలం ప్రతినిధి):

రంజాన్ పండగ సందర్భంగా నాచారం 6వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నాచారం ఎర్రకుంట మసీదు వద్ద ముస్లిం సోదరులకు మజ్జిగ,వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా 40 రోజులు రోజుకు 5 సార్లు ప్రార్థనలు చేసి అల్లా పట్ల తమ భక్తిని చాటుకుంటారు.కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం సోదర భావం తో పండగలు జరుపుకోవాలని కోరారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ముస్లింలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అన్ని అందిస్తున్నారని తెలిపారు. మరో మారు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ జి. కృష్ణా రెడ్డి,శ్రీ సేవాదళ్ వెంకటేష్,శ్రీ ప్రేమ్ కుమార్ గౌడ్,సంతోష్ రెడ్డి,ప్రవీణ్ చారి,బొల్లం నరేష్,కే.అశోక్, సిహెచ్.నరేష్,గడ్డం శ్రీనివాస్, జి.రమేష్, జాఫర్,శ్రావణ్ గౌడ్,శంకర్ గౌడ్,కుమార్ మరియు ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 30.

స్నేహితులంటే కలిసి తిరగడం చదువుకోవడమే కాదు స్నేహితులు, స్నేహితుల కుటుంబాలు కష్టాలలో ఉన్నప్పుడు మేమున్నామంటూ చేయూతనివ్వడమే నిజమైన స్నేహానికి నిదర్శనం. రాయపోల్‌హౌపదవ తరగతి 2009- 2010 బ్యాచ్ కి చెందిన స్నేహితులలో ఒకరైన రాయపోల్ గ్రామానికి చెందిన బొడ్డు భాస్కర్ గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. సోమవారం వారి కుటుంబ సభ్యులను స్నేహితులు పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతోపాటు కలిసి చదువుకున్న బొడ్డు భాస్కర్ గతంలోనే రోడ్డు ప్రమాదంలో తన కాలుని కోల్పోయి వికలాంగుడిగా మారాడు. అంతలోనే ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని, మా స్నేహితుడు భాస్కర్ లేని లోటు తీర్చలేనిది, కానీ మా స్నేహానికి గుర్తుగా వారి కుటుంబానికి భరోసాను కల్పించడానికి 20,000/- వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.

భాస్కర్ కు భార్య లావణ్య ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. వీరిది అసలే నిరుపేద కుటుంబం తండ్రి లేని పిల్లలతో బ్రతుకు పోరాటం సాగించడం లావణ్య తలకు మించిన భారంగా మారింది.వారికి ఇక



ముందు కూడా చేదోడు వాదోడుగా ఉంటామని మనోధైర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ 2009-2010 బ్యాచ్ స్నేహితులు బ్యాగరి స్వామి, కొంగరి శ్రీనివాస్, తుడుం ఇంద్ర కరణ్, చంద్రశేఖర్ రెడ్డి, ప్రభాకర్, ప్రవీణ్, ఎల్లం, మల్లేశం, దయ్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలు చేస్తున్నాడని వ్యక్తిని చితకబాదిన గ్రామస్తులు

## తొమ్మిది మంది నిందితులను రిమాండ్ పంపించిన బేగంపేట్ ఎస్సై మైపాల్ రెడ్డి.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 31.

మంత్రాల నెపంతో ఓ వ్యక్తిపై దాడి చేసిన కేసులో 9 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని ఎల్కల్ గ్రామానికి చెందిన తిరుడి ఆంజనేయులు మంత్రాలు చేస్తున్నాడని అదే గ్రామానికి చెందిన దోనపల్లి ప్రవీణ్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఈనెల 29న రాత్రి ప్రవీణ్‌తో పాటు పలువురు సమీప బంధువులు తిరుడి ఆంజనేయులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ మేరకు ఆంజనేయులు భార్య జ్యోతి బేగంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఆంజనేయులుపై దాడి చేసిన 9 మందిపై కేసులు నమోదు చేశామని ఎస్సై మహిపాల్ రెడ్డి అన్నారు. దాడి కేసులో నిందితులైన దోనపల్లి ప్రవీణ్, దోనపల్లి రాజు, దోనపల్లి లక్ష్మి, కాస బిక్షపతి, కాస యాదగిరి, కాస రాజు, కాస నవీన్, కాస కరుణాకర్, అరికెల జైపాల్ పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందని బేగంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# చలివెంద్రం ను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త

గజ్వేల్:31 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం గజ్వేల్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమర నాగేందర్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి, మాజీ




కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నంగునూరి సత్యనారాయణ,ఐ వి ఎఫ్ రాష్ట్ర నాయకులు పబ్బా చంద్రశేఖర్, కటకం శ్రీనివాస్, కొడిప్యాక నారాయణ,జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, గోలి సంతోష్, ఐ వి ఎఫ్ సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్ తో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా, అనంతరం శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ఎన్ సీ రాజమౌళి కుటుంబ సభ్యుల సౌజన్యంతో శివాలయానికి గుడి గంట బహుకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్మాణంలో ఉన్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరూ కోరుకున్నది నెరవేరాలని ఆకాంక్షించారు, ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని ఎండాకాలం ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఆర్యవైశ్యులకు అండగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తెల్లి కిషన్, ఆదిమూలం నారాయణ, జె శేఖర్, ప్రసాద్, సామ శ్రీధర్, దొంతుల సత్యనారాయణ, సంపత్, కొమురవెల్లి ప్రవీణ్, నోముల మహేందర్, బాలేష్, సంతోష్ , ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ నాయకులు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రామసాగర్ లో ఘనంగా రంజాన్ వేడుకలు

సిద్దిపేట జిల్లా ప్రజాకాలం ప్రతినిధి మార్చి 31.

సిద్దిపేట జిల్లా రాయపోలు మండల పరిధిలోని రామసాగర్ గ్రామంలో



సోమవారం రంజాన్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ సోమవారం ఉదయం లేచి నూతన వస్త్రాలు ధరించి మజీద్ కు వెళ్లి ప్రత్యేక నమాజ్ లు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద పండుగలో రంజాన్ పండుగ ఒకటని వారు అన్నారు. ఈ పండుగ చిన్న పెద్ద అనే సోదర భావంతో నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మృతుల కుటుంబానికి అర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజన్న.

పాలేరు మార్చి 31( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల పరిధిలోని ఆదివారం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ఆ నిరుపేద కుటుంబానికి సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య స్వంతంగా అర్థిక చేయూతను అందించారు. ఇటీవలే గుంజా ఆనంద్ మహేష్ అనే యువకుడు గ్యాస్ట్రో సమస్యతో అకస్మాత్తుగా మరణించారు. నిరుపేద కుటుంబం కావడం, కుటుంబానికి ఆధారమైన ఆ యువకుడు చనిపోవడంతో ఆ కుటుంబం దశదినకర్మకు చేసేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పెండ్ర అంజయ్య ఆ యువకుడు కుటుంబానికి ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించారు. యువకుడు కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన అత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపగాని వీరబాబు, కత్తి శ్యామ్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గ్రామస్థులు వల్లెపు సంగయ్య, వల్లెపు గోపయ్య, రాజు, వెంకట్రావు, గోపి వీరయ్య, గ్రామస్తుల, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 31: సామరస్యానికి సహృద్భావానికి సర్వ మానవ సమానత్వానికి కరుణ దాతృత్వానికి ప్రతీక పవిత్ర రంజాన్ పండుగ అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ నివాసానికి వెళ్లి రంజాన్ పర్వదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో రంజాన్ ఒకటి అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. ఈ పవిత్ర మాసం దీక్షలు, ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని వారు పేర్కొన్నారు. గంగా జమునా తెహజీబ్ కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ రంజాన్ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ వారిదిన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు. అలాగే మహమ్మద్ సుల్తాన ఉమర్ దంపతులు ఎస్ఆర్ ఫౌండేషన్ తరపునా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఇలాంటి సామాజిక సేవలు ఆ అల్లాహ్ దయవల్ల మరిన్ని చేయాలని ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం సుల్తాన ఉమర్ దంపతులు ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, బీఆర్ఎస్ నాయకులు ఇప్ప దయాకర్, నర్ర రాజేందర్, అఫ్జలుద్దీన్, నందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి పంట ఆయిల్ పామ్ వైపు రైతులు దృష్టి సారించాలి

## ఆయిల్ పామ్ పంటకు మద్దతు ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి

## వేంసూరు మండలం కల్లూరు గూడెంలో నూతన ఆయిల్ పామ్ కర్మాగారానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.





ఖమ్మం మార్చి 31 (ప్రజా కలం న్యూస్)

వర్షాలతో సంబంధం లేకుండా ఖమ్మం జిల్లా రైతులు జూన్ నెలలో గోదావరి జలాలతో సాగు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం వేంసూరు మండలం కల్లూరుగూడెంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, టి.జి. ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిలతో కలిసి నూతన ఆయిల్ పామ్ కర్మాగార పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి పనికి ఆటంకాలు ఎదురవుతాయని, ఆయిల్ ఫెడ్ నుంచి ఇచ్చే ఏ మొక్కలు కూడా కల్తీవి లేవని, నర్సరీ దశలోనే కల్తీ మొక్కలు కనిపెట్టడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సత్తుపల్లిలో అభివృద్ధి పనులు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టడం జరుగుతుందని అన్నారు. వేంసూరు మండలంలో రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో గతంలో ఎన్టిఆర్ కాలువ పూర్తి చేశామని అన్నారు. రాజీవ్ లింక్ కాలువ పూర్తి చేసి వైరా నియోజకవర్గ పరిధిలో సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అందించామని అన్నారు. జూన్ నెలలోపు సత్తుపల్లి ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకొని వస్తామని, నాగార్జున సాగర్ నిండకపోయినా గోదావరి నీటితో వేంసూరు మండల చెరువులు నింపుతామని అన్నారు. వర్షాలతో సంబంధం లేకుండా ఖమ్మం జిల్లాలో 10 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందేలా సీతారామ ఎత్తిపోతల పథకం నీటి సరఫరా చేసేందుకు పెండింగ్ పనులకు సవరించిన అంచనాలను సీఎం ఆమోదించారని అన్నారు. జాతీయ రహదారుల, ఆయిల్ పామ్ పంటల వృద్ధి ఖమ్మం జిల్లాను చూసి ఇతర జిల్లాలు నేర్చుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి 33 నిమిషాలలో సత్తుపల్లికి వచ్చేలా కల్లూరు, వేంసూరు జాతీయ రహదారి ఎగ్జిట్ ఏర్పాటు చేశామని, ఆగస్టు 15 నాటికి ఈ పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వ పథకాలు కొనసాగిస్తూ రైతుల ఖాతాలలో 33 వేల కోట్లను సీఎం రేవంత్ రెడ్డి జమ చేశారని అన్నారు. రైతు భరోసా భవిష్యత్తులో ఇచ్చిన హామీ మేరకు చేస్తామని అన్నారు. పంటల భీమా పథకం త్వరలోనే ప్రభుత్వం ప్రారంభిస్తుందని, ఎటువంటి కారణాలతో పంట నష్టపోయినా పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు గిట్టుబాటు ధర 21 వేలు దాటే విధంగా అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. హార్టికల్చర్ వ్యవసాయ సాగు వైపు రైతులు దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం ఎక్కువ ఆయిల్ పామ్ పంట సాగు ప్రారంభమైందని, రాబోయే 10 సంవత్సరాలలో 20 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేయాలని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ పంటకు కరువు, వరదలతో ఇబ్బందులు లేవని, 3 సంవత్సరాలలో పంట వచ్చే మొక్కలు అందిస్తున్నామని, రైతులు ఆలోచించి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, పంట సాగు పెరిగే కొద్దీ అవసరమైన ఫ్యాక్టరీలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీతో రైతులకు మంచి రేటు లభిస్తుందని, గతంలో కూడా ఈ ఫ్యాక్టరీ ప్రైవేట్ పరం కాకుండా కాపాడామని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు సైతం కనీస మద్దతు ధర ప్రకటించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వస్తామని అన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ, రైతులకు లాభం జరగాలనే ఉద్దేశంతో ఆయిల్ పామ్ పంటను మంత్రి తుమ్మల ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వేంసూరు మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారని, కల్లూరుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసే ఫ్యాక్టరీ వచ్చే ఉగాది నాటికి పూర్తి అవుతుందని, నేరుగా 100 నుంచి 200 మంది యువతకు ఉపాధి లభిస్తుందని, పరోక్షంగా వేలాది రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం అనేక రకాల సబ్సిడి అందిస్తుందని, 4 సంవత్సరాల కాలంలో దాదాపు 50 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం చెల్లిస్తుందని, తక్కువ నీటితో పంట పండుతుందని, ఎకరం పంటతో లక్షల రూపాయలు సంపాదించవచ్చని, మొదటి నాలుగు సంవత్సరాల పాటు అంతర్ పంటల సాగు చేయవచ్చని, రైతులంతా ఆలోచించి లాభసాటి ఆయిల్ పామ్ వైపు దృష్టి సారించాలని అన్నారు. సీతారామ ప్రాజెక్టు క్రింద యాతాల కుంట టన్నెల్ పనులు వేగవంతం చేయడంలో మంత్రి తుమ్మల కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే దగ్గర మనకు ఉపయోగపడేలా 2 ఎగ్జిట్ లు ఏర్పాటు చేశామని అన్నారు. బుగ్గపాడులో ఫుడ్ పార్క్ నిర్మాణం పూర్తి చేశామని, త్వరలోనే అక్కడ కంపెనీల ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని అన్నారు. టి.జి.ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా మాట్లాడుతూ, ఉగాది పర్వదినం సందర్భంగా 4వ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. గంటకు 15 నుంచి 60 మెట్రిక్ టన్నుల గెలల క్రషింగ్ సామర్థ్యంతో 102 కోట్ల రూపాయల అంచనాతో అధునాతన ఆయిల్ పామ్ కర్మాగారం ఏర్పాటుకై ప్రణాళికలు రూపొందించామని, ఈ పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటికే 30 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుందని, సంవత్సరానికి 60 వేల మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ దిగుబడి వస్తుందని, ఇది భవిష్యత్తు రోజుల్లో లక్షా 50 వేల మెట్రిక్ టన్నులకు చేరుతుందని అన్నారు. అత్యున్నత టెక్నాలజీతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల మంచి దిగుబడి సాధ్యం అవుతుందని అన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 65 వేల మంది రైతులను ఒప్పించి 2 లక్షల 50 వేల ఎకరాల సాగు ఆయిల్ పామ్ క్రింద తీసుకుని వచ్చామని అన్నారు. ప్రతి రైతుకు పొలం దగ్గర నుంచే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కంపెనీలు పంట కొనుగోలు చేసేందుకు చట్టబద్ధత కల్పించామని, 3 రోజులలో డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్, వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవన శాఖల అధికారులు, తెలంగాణ, ఆంధ్రా ఆయిల్ పామ్ అధ్యక్షులు, ప్యాక్స్ డైరెక్టర్ లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com